RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY
నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH
www.vasthavatelangana.com
ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 12 సంచిక : 356 మంగళవారం, మార్చి 25, 2025, పేజీలు - 8 వెల : 3/-




## ఎంపిలకు భారీగా పెరిగిన వేతనాలు

### కనీసం నెలకు లక్ష పెంచిన కేంద్రం

**న్యూఢిల్లీ,మార్చి24:** పార్లమెంటు సభ్యుల వేతనాలను భారీగా పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే రోజువారీ భత్యాలను, ఎంపిల పెన్షన్లు కూడా భారీగానే పెంచారు. ఈ మేర కు నోటిపికేసన్ విడుదలయ్యింది. ఇప్పటికే ఎంపిల జీతభత్యాలపై విమర్శలు వస్తున్నా మరోమారు జీతాలను పెంచడం విశేషం. ద్రవ్యోల్బణ సూచీ ఆధారంగా ఎంపీల జీతాన్ని దాదాపు 24శాతం మేర పెంచారు. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే ప్రతి నెలా అందే వేతనాలు, పెన్షన్లను కూడా కేంద్రం పెంచింది. దీంతో ఒక్కో ఎంపీ వేతనం నెలకు రూ.లక్ష నుంచి రూ.1. 24లక్షలకు పెరగనుంది. సిట్టింగ్ సభ్యుల రోజువారీ భత్యాన్ని రూ.2వేల నుంచి 2,500కు పెంచుతున్నట్లు అందులో పేర్కొంది. మాజీ పార్ల మెంటు- సభ్యులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను రూ.25వేల నుంచి రూ.31వేలకు పెంచుతున్నట్లు నోటిఫికేషన్‌లో వెల్లడించింది. పెంచిన ఈ వేతనాలను 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తింపజేస్తున్నట్లు తెలిపింది. పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకని ఈ పెంపును వర్తింప చేశారు. దీంతో ఖజానాపై భారీగానే భారం పడనుంది.

## తానా సదస్సుకు సిఎం రేవంత్‌కు ఆహ్వానం



**హైదరాబాద్,మార్చి24:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా కాన్ఫరెన్స్ అమెరికాలో జూలై 3 నుంచి 5 వరకు జరగనున్నది. ఇందుకోసం ప్ర ముఖులను ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు సిఎం రేవంత్‌ను కూడా తానా ప్రతినిధులు ఆహ్వా నిం చారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి 24 వ తానా సదస్సుకు ఆహ్వానించారు.

## స్థానిక సంస్థ ఎమ్మెల్సీ ఉన్నిక షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్,మార్చి24:** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1తో ముగియనున్న నేపథ్యంలో ఎన్ని కల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. మార్చి 28న నోటిఫికేషన్ విడుదలకానుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అదే నెల 7న నామినేషన్లను పరిశీలించనున్నారు. నా మినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 వరకు గడు వు ఉంటుంది. అదే నెల 23న పొలింగ్ నిర్వహించనున్నారు. 25న ఫలితాలు ప్రకటిస్తారు.

## అక్రిడేషన్లు మరో 3నెలలు పొడిగింపు

**హైదరాబాద్,మార్చి24:**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మరో మూడు నెలల పాటు పొడిగించారు. ఈ మేరకు సమాచారశ్శాఖ కమిషనర్ హరీశ్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 30వ తేదీతో ముగి యను న్న అక్రిడేషన్ కార్డుల కాల పరిమితిని జూన్ 30వ తేదీ వరకు పొడిగించారు. అక్రిడేషన్ కార్డుల గడువును పొడిగించడం ఇది నాలుగోసారి. ఇప్పటికే అక్రిడేషన్ల పరిమితి, విధివిధానాలపై ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి ఓ నివేదిక సమర్పించారు.

## బెట్టింగ్ యాప్ ఓనర్లపై కేసునమోదు

**హైదరాబాద్,మార్చి24 :** సంచలనం సృష్టిస్తోన్న బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. యాప్ యజమానులే టార్గెట్‌గా పోలీసుల చర్యలు చేపట్టారు. ఇప్పటికే 19 మంది యాప్ ఓనర్లపై కేసులు నమోదు చేశారు. జం గిల్ రమ్మి డాట్ కామ్, ఏ 23, యోలో 247 ఫెయిర్ ప్లే, జీత్‌విన్, విబుక్, తాజ్ 77, వివి బుక్, ధనిబుక్ 365, మామ247, తెలుగు365, ఎస్365 జై365, జెట్‌ఎక్స్, పరి మ్యాచ్, తాజ్777బుక్, ఆంధ్రా365 యజమానులపై కేసులు ఫైల్ అయ్యాయి. ఇల్లీగల్ బెట్టింగ్‌కు నిర్వాహకులే బాధ్యులని ప్రాథమిక ఆధారాలు సేకరించారు.

# ఆర్ఎస్ఎస్ నీడలో దేశీయ విద్య

## జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో రాహుల్

### లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు




**న్యూఢిల్లీ,మార్చి 24:** భారతీయ విద్యావ్యవస్థను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ నాశనం చేస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఎన్ఇపి 2020, యుజిసి ముసాయిదా నిబంధనలు, పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఎన్ఎస్‌యుఐ సోమ వారం ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో చేపట్టిన నిరసనలో రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. విద్యార్థులనుద్దేశించి రాహు ల్‌గాంధీ మాట్లాడారు. మన విద్యావ్యవస్థ ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి వెళితే దేశం నాశన మౌతుందని, ఉపాధి అంతరించిపోతుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ నామినేట్ చేసిన అభ్యర్థులే ఇప్పుడు దేశమంతటా యూనివర్శిటీ-ల్లో వైస్ ఛాన్సలర్లుగా ఉన్నారని, ప్రస్తుతం రాష్ట్ర యూనివర్శిటీ-ల్లోనూ విసిలను ఆర్ఎస్ఎస్ నామినేట్ చేస్తోందని అన్నారు. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం ప్రధాని కుంభమేళా గురించి ప్రస్తావించారు, కానీ ఉపాధి గురించి మాత్రం మాట్లాడలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువతను నిరుద్యోగులుగా మార్చిందని మండిపడ్డారు.

# కోర్టుకెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

## మూల్యాంకనంలో నాణ్యత లేదని పిటిషన్

### పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్,మార్చి 24:** గ్రూప్-1 అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ జరిపించాలంటూ హైకోర్టులో అభ్యర్థులు పిటిషన్ వేశారు. మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు తెలిపారు. 18 రకాల సబ్జక్టులుంటే 12 సబ్జక్టుల నిపుణులతోనే దిద్దించారన్నారు. 3 భాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదని వెల్లడించారు. ఒకే మాధ్యమంలో నిపుణులైన వారితో రెండు భాషల పేపర్లు దిద్దించచారని.. దీంతో మూల్యాం కణంలో నాణ్యత కొరవడిందన్నారు. వివిధ ప్రభు త్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గాను.. గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు గ్రూప్-1 పరీక్షలు జరిగాయి. ఈ మెయిన్స్‌కు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ క్రమంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని



పిటిషనర్లు తెలిపారు. పిటిషనర్ల వాదనలు విన్న హైకోర్టు.. టీ-జీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ వేయాలని టీజీపీఎస్సీని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్-1 మెయిన్స్‌పై తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈనెలలోనే గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలతో పాటు- గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే.

# ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయకచర్యలు

## సిఎస్‌ను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి24:** ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్ సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక



సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలోమీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు- ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి.



# కన్నుల పండువగా బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి కళ్యాణోత్సవం







### వేద పండితుల మంత్రోచ్చారణలు,మంగళ వాయిద్యాలు,కరతాళ ధ్వనుల మధ్య ఘనంగా పట్టు వస్త్రాలు సమర్పించిన చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి రథోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి : చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి

**గుమ్మడిదల,వాస్తవతెలంగాణన్యూస్:**వేద పండితుల మంత్రోచ్ఛరణ ములతో భాజా భజంత్రీల మధ్య కన్నుల పండువగా బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి భద్రకాళీ మాతల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా అత్యంత వైభవంగా జరిగింది. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి( వీరన్నగూడం) లోగల శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం కల్యాణోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా ఆలయ అర్చక బృందం నిర్వహించారు. ప్రధాన ఆలయంలో నుంచి వీరభద్ర స్వామి వారిని గజవాహనం పైన భద్రకాళీ మాతను పల్లకి వాహనం పైన ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామి వారికి అమ్మవారికి ఎదురుకోళ్ల కార్యక్రమాన్ని జరిపారు. అనంతరం ఆలయం ఎదుట అందరి కళ్ళు మిరిమిట్లు గొలిపే విధంగా రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన కళ్యాణ మండపంలో స్వామి,అమ్మవారికి వేద పండితుల మంత్రోచ్ఛర్ణముల మధ్య కళ్యాణం జరిపించారు ఆలయ కమిటీ చైర్మన్ దంపతులు మద్ది ప్రతాప్ రెడ్డి పెళ్లికి పెద్దగా వ్యవహరిం చారు.ప్రశాంత వాతావరణంలో మంగళ వాయిద్యాల మధ్య స్వామి వారిచే అమ్మవారి మెడలో మాంగళ్య ధారణ కార్యక్ర మాన్ని జరిపించే సమయంలో స్వామివారు కొత్త పెళ్లికొడుకు వేషధారణలో భక్తులను కనువిందు చేశాడు. తిరిగి ఆలయం నుంచి వీరభద్ర స్వామి పాత ఆలయం వద్దకు తీసుకువెళ్లి అక్కడ పూజలు జరిపి న అనంతరం మళ్లీ ఆలయంకు తీసుకువచ్చారు.ఈ కార్యక్రమం లో ఆలయ కార్య నిర్వహణ అధికారి శశిధర్ గుప్తా, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ దంపతులు సురభి నాగేందర్ గౌడ్, గటాటి భద్రప్ప సద్ది భాస్కర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి ధర్మకర్త లు ఉప్పునూతల యాదగిరి గౌడ్ ,మద్దెటి వీరస్వామి, పోతరాజు ఆశ సుధాకర్, మండలి శ్రీనివాస్ గౌడ్,ఠాకూర్ బజరంగ్ సింగ్, పొన్నబోయిన రాజు,పూజారి కృష్ణ, కోటేశ్వర్ గౌడ్,భాజ భాస్కర్ గౌడ్, అశోక్ గౌడ్, మడుపతి శివ నాగులు, గ్రామ పెద్దలు వొతన్ దారులు జగన్మోహన్ రెడ్డి, రవీంద్ర మూర్తి సోమయ్య, పూజారులు శివ నాగులు, శ్రావణ్ పాల్గొన్నారు. కళ్యాణోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కాట సుధారాణి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,పుట్ట నర్సింగారావు,నరేందర్ రెడ్డి, వీరారెడ్డి,వీరారెడ్డి,నాగేందర్ గౌడ్,కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు గ్రామాల ప్రజలు పెద్దసంఖ్యలో భక్తులు మహిళలు యువకులు ఆలయ అర్చకులు పోలీస్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు

**పట్టు వస్త్రాలు సమర్పించిన చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి**

శ్రీ వీరభద్ర స్వామి,భద్రకాళీ మాతల కళ్యాణోత్సవంలో భాగంగా ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి దంపతులు, కార్యనిర్వాహణ అధికారి శశిధర్ గుప్తా అమ్మవారికి పట్టు వస్త్రాలను తీసుకువచ్చారు. ఆలయంలో పూజలు జరిపిన అనంతరం ప్రధాన ఆలయం నుండి వాహన సేవలతో పాటు పట్టు వస్త్రాలు తీసుకువచ్చి కల్యాణోత్సవంలో సమర్పించారు.

**శ్రీ వీరభద్ర స్వామి,ఆలయం చుట్టూ ఎడ్ల బండ్ల ప్రదర్శన**

బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం సాయంత్రం ఆలయం చుట్టూ ఎడ్ల బండ్ల ప్రదర్శన నిర్వహించారు. గ్రామం నుంచి బండ్లను అందంగా ముస్తాబు చేసి తీసుకువచ్చి జై వీరభద్ర స్వామి జై జై వీరభద్రస్వామి అంటూ భక్తులు నినాదాలు చేస్తూ ఆలయం చుట్టూ బండ్లను తిప్పారు.

**ఘనంగా రథోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి: చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి**

బ్రహ్మోత్సవాలలో భాగంగా ముఖ్య ఘట్టమయిన మంగళవారం రాత్రి( బుధవారం తెల్లవారుజామున) జరిగే రథోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, కార్యనిర్వహణ అధికారి శశిధర్ గుప్తా తెలిపారు వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధితో వారు మాట్లాడుతూ రథోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు అదే విధంగా బుధవారం జరిగే జాతర కార్యక్రమానికి భక్తులు సామరస్యాన్ని పాటిస్తూ క్యూ లైన్‌లలో స్వామివారిదర్శనం చేసుకోవాలని వారు కోరారు.

# గర్భగుడి ద్వారాలను విరాళంగా అందజేసిన సిజీఆర్




### వీరభద్ర స్వామి దేవస్థానానికి గర్భగుడి ద్వారాలను రూ.1,20,000 గర్భగుడి ద్వారాలు విరాళంగా అందజేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి వీరన్న గూడెం.. ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి-సంధ్యా దంపతులు స్వామివారి అభిషేకం, పూజా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధిలో భాగంగా సొంత నిధులతో 1,20,000 విలువైన గర్భగుడి ద్వారాలను విరాళంగా అందించారు.ఈ సందర్భంగా దేవస్థానం పూజారులు వేద ఆశీర్వచనం అందించి, స్వామివారి అనుగ్రహం కలగాలని ఆకాంక్షించారు. భక్తుల క్షేమసంతోషాలు కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి, ఆలయ ఈవో శశిధర్, చిమ్ముల లలిత నరసింహారెడ్డి చిమ్ముల దీపా నరేందర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నబోయిన వేణు, అభి శెట్టి రాజశేఖర్, తుపాకుల రాజు, గోపాల్, గణేష్ అప్ప, రమేష్, సింహారెడ్డి, నరహరి, రవీందర్ రెడ్డి,సూర్యనారాయణ, చంద్రశేఖర్, అశోక్, వినోద్, నాగేష్, నల్తురి యాదగిరి, ఇతర కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# గుమ్మడిదలలో ఘనంగా మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం




### ఆలయం చుట్టూ బండ్ల ఊరేగింపు బోనాలు సమర్పించుకున్న మహిళలు

**వాస్తవ తెలంగాణ న్యూస్, గుమ్మడిదల :**గుమ్మడిదల మున్సిపాలిటీ లోని మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం కార్యక్రమంతో పాటు బండ్లు బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉదయం ఆలయం ముందు అగ్నిగుండాలను నిర్వహించిన అనంతరం పండితుల చేత కళ్యాణోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం మహిళలు తలపై బోనాలను ధరించి మొక్కులను సమర్పించారు. అనంతరం అందంగా అలంకరించిన బండ్లను ఆలయం చుట్టూ ఊరేగించారు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని




తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గుమ్మడిదల గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**గుమ్మడిదల మల్లన్న స్వామి కళ్యాణంలో సి జి ఆర్**

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ మల్లన్న దేవాలయంలో జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.యాదవ సంఘం ఆధ్వర్యంలో కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవం అనంతరం సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అన్న ప్రసాదం కార్యక్రమంలో భక్తులు పాల్గొని భోజనం స్వీకరించారు.ఈ సందర్భంగా యాదవ సంఘం పెద్దలు గోవర్ధన్ రెడ్డిని శాలువాతో సన్మానించారు.

# మాఫీ మోసం భరోసా బోగస్



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ మార్చ్ 24:**రుణ బాకీ కోసం చౌటకూర్ మండలం లోని కొర్పోల్ గ్రామంలో సోమవారం శివంపేట్ కోపరేటివ్ బ్యాంకు ఉద్యోగులు రైతుల దగ్గరికి వచ్చి అప్పులు చెల్లించాలని రైతులను కోరగా గ్రామానికి వచ్చిన బ్యాంకు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామం నుంచి వెళ్లిపోవాలని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ విడతల వారీగా చేస్తామని కొంతమందికి చేసి మరికొందరికి కాకపోవడాని రైతు బంధు 15000 అనిచెప్పి ఇప్పుడు 12000 ఇవ్వడం అది కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు అసహనం వ్యక్తం చేశారు.

# సంగారెడ్డి ప్రజావాణి కి 69 ఫిర్యాదులు జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:**ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్ల క్రాంతి తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 69 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.మిర్యాదలను సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించాలని సూచించారు.వచ్చిన ఫిర్యాదులే మళ్లీ రాకుండా చూడాలని అందరికీ సూచించారు. ప్రతి సోమవారం ఫిర్యాదులు రావడం వాటిని పరిష్కరించడంలో దోస్తులు విఫలమైతున్నారని ప్రజలు కోరడం సూచనీయమని ఆమె వివరించారు.ఈవారం ఫిర్యాదులు ఆవారానికి వెంటనే నిర్వహించాలని ఆమె తెలిపారు పరిష్కారం కానీ ఎడల కలెక్టర్ ఆఫీస్లో ఖర్యాదు చేయాలని ఆమె తెలిపారు.


# సంగారెడ్డి చెరువులో దూకి మహిళా ఆత్మహత్య



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం:**సంగారెడ్డి పట్టణంలోని వినాయక సాగర్ చెరువులో దూకి మహిళా ఆదివారం ఆత్మహత్య చేసుకుంది. సీఐ రమేష్ కథనం ప్రకారం కొండాపూర్ మండలం మల్లేపల్లి కి చెందిన రత్నమ్మ 40 రత్నమ్మ అనారోగ్యంతో బాధపడుతుంది గత కొంతకాలంగా భరించలేక వినాయక సాగర్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం చెరువు ప్రాంతానికి వెళ్లి చెరువులో దొరికినట్లు సిఐ వెల్లడించారు. కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమేష్ తెలిపారు.

# పేదల పాలిట ముఖ్యమంత్రి సహాయ నిది ఓ వరం.. ఎంఎల్ఏ మల్లరెడ్డి...

### చెక్కు అదంచినా మాజీ కౌన్సిలర్ అనితా సుధాకర్ రెడ్డి..

**కీసర మండల వాస్తవ తెలంగాణ ఉద్యమ:** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ 9వ వార్డు ఎస్వీ నగర్ కాలనీలో నివసించే చెరుకు సాయి భరత్ గౌడ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నా విషయాన్నీ తెలుసుకున్న స్థానిక మాజీ కౌన్సిలర్ కోమిరెల్లి అనిత సుధాకర్‌రెడ్డి స్థానిక శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు చామకురా మల్లారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన 24000/ రూపాయల చెక్‌ను బాధితునికి అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో చికిత్స పొందే నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిది ఒక వరం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోమిరెల్లి సుధాకర్ రెడ్డి,పంజలా నర్సింహా గౌడ్, యాకయ్య,సోనారం చౌదరి,బాధితుడు చెరుకు సాయి భారత్ గౌడ్‌తదితరులు పాల్గొన్నారు.

# నగరి ప్రీతం జన్మదిన వేడుకలకు హాజరైన తోటకూర శ్రీకాంత్

**కాప్రా, (వాస్తవ తెలంగాణ న్యూస్):** ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం జన్మదినం సందర్భంగా వారిని శాలువ తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ తోటకూర శ్రీకాంత్, కమలాకర్ జీవన్ రామకృష్ణ తదితరులు పాల్గొని వారి జన్మదిన వేడుకను విజయవంతం చేయడం జరిగింది.




## ట్రాన్స్ఫార్మర్ వద్ద శబ్దం... వ్యక్తి మృతి





**కాప్రా, కుషాయిగూడ (వాస్తవ తెలంగాణ న్యూస్):** మేడ్చల్ జిల్లా కాప్రా మండలంలోని కుషాయిగూడ పారిశ్రామికవాడలో ట్రాన్స్ ఫార్మర్ వద్ద పనిచేస్తూ వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు కరెంట్ స్తంభం వద్ద మట్టి తోడుతుండగా షార్ట్ సర్క్యూట్ అయ్యి ట్రాన్స్ ఫార్మర్ వద్ద పెద్ద శబ్దం వచ్చింది.దీంతో మట్టి పని చేస్తున్న వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందాడు. ట్రాన్స్ఫార్మర్ పక్కన పోసిన మట్టి ఎత్తుతుండగా ఘటన జరిగింది. ప్రమాదంపై కుషాయిగూడ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## సంగారెడ్డిలో క్షయ వ్యాధి నివారణ ర్యాలీ




**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం:** ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద నుండి ఆర్డిఓ పద్మజరాని జెండా ఊపి రాలిని సోమవారం ప్రారంభించారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. డిఆర్ఓ మాట్లాడుతూ క్షయ వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి గాయత్రి దేవి మాట్లాడుతూ, ప్రజలు క్షయ నివారణకు దూరంగా ఉండాలని ఆమె తెలిపారు క్షయ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. క్షయ అంటే ప్రజలను చంపే విధంగా ఉండదని వాటి వల్ల ఇతరులకు చూపకుండా ఉండడం సేవాది లక్షణాలు ఉన్న వారిని పై జాగ్రత్తగా వ్యాధి నివారణకు ప్రతి గవర్నమెంటు హాస్పిటల్ కి వెళ్లి చూయించుకోవాలని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి, డిటిసి ఓ అరుణకుమారి, డెమో ప్రసాద్ పాల్గొన్నారు.

## ఆన్ లైన్ బెట్టింగ్ లతో జీవితం ముగిస్తున్న యువత :- మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ..!



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్:** ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ కు వ్యసనపరులై బలవన్మరణాలకు పాల్పడుతూ,ఐ పి ఎల్ క్రికెట్ బెట్టింగ్ లు పెట్టి కుటుంబాన్ని రోడ్డున పడేస్తూ,ఈజీగా డబ్బులు సంపాదించేందుకు కొందరు క్రికెట్ బెట్టింగ్ కు యువత మొగ్గుచూపుతున్నారని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలియజేస్తూ ముఖ్యంగా ఐ పి ఎల్ క్రికెట్ వేళ విపరీతంగా డబ్బులు చేతులు మారుతుంటాయి.ఎవరో ఒకరు డబ్బులు గెలుచుకున్నారనే వెర్రితనంతో మీరు ఆ వలలో పడి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని,ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకున్నారని, రసవత్తరంగా సాగే క్రికెట్ మ్యాచ్ లను చూసి ఎంజాయ్ చేయండి, కానీ ఆన్ లైన్ బెట్టింగ్ ల జోలికి వెళ్లకండి,ఆత్మహత్యలు మాని ధైర్యంగా బెట్టింగ్ భూతాన్ని తరిమికొట్టేందుకు ముందుకు రావాలని ఎవరైనా బెట్టింగ్ ఆడితే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించిన మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలియజేసారు.

## ఉచితంగా మంచినీరు అందించడం అభినందనీయం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి






**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.:** సంగారెడ్డి జిల్లా వాసవి స్వచ్ఛంద సంస్థ ఉచిత మంచినీటి సరఫరా ట్యాంకర్ ను ప్రారంభించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి. వేసవిలో సంగారెడ్డి పట్టణంలో త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపాలిటీకి అందజేసిన ఉచిత మంచినీటి సరఫరా ట్యాంకర్ ను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం ప్రారంభించారు. వేసవిలో ప్రజలకు ఉచితంగా మంచినీరును అందించడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు వాసవి మా ఇల్లు సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి ట్యాంకర్ ను ప్రారంభించిన కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఉచితంగా మంచినీరు అందిస్తున్నామని తెలిపారు. వ్యవస్థాపకులు తోపాజీ అనంత కిషన్ మాట్లాడుతూ సంగారెడ్డి, మరియు సదాశివపేట పట్టణంలో వంద రోజులపాటు ఉచిత నీటిని అందిస్తున్నామన్నారు. ప్రజలకు వేసవిలో వాసవి మాయలో సంస్థ ద్వారా వంద రోజులపాటు మంచినీరు అందించడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు.

# దళితుల ప్రాణాలకు రక్షణ కల్పించండి





**చౌటకూర్//వస్తావా తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి మార్చి24:** బి ఆర్ఎస్ నేత పల్లె సంజీవయ్యను పరామర్శించిన ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి దళితుల ప్రాణాలకు రక్షణ కల్పించి రియాల్టర్ సినీ నిర్మాత మేడికొండ వెంకట మురళీకృష్ణ ను అరెస్టు చేయాలని రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అట్రాసిటీ మెంబర్ కాషపాగా ఇమ్మయ్య తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండాపురం జగన్ ఉమ్మడి మెదక్ జిల్లా గిరిజన సంక్షేమ అధ్యక్షుడు జైపాల్ నాయక్ లు డిమాండ్ చేశారు పుల్కల్ మండలం గోగులూర్ సినీ నిర్మాత మురళి కృష్ణ అనుచరుల దాడిలో గాయపడిన జోగిపేట ఏఎంసీ మాజీ చైర్మన్ బి ఆర్ఎస్ నేత పల్లె సంజీవయ్య ఆయన కుమారుడు పల్లె క్రాంతి లను వేరువేరుగా పరామర్శించారు ఏపీలోని విజయవాడ నుండి ఇక్కడికి వచ్చి స్థానిక రైతుల భూములను కబ్జా చేస్తూ దౌర్జన్యాలకు పాల్పడాని తీవ్రంగా ఖండించారు కళ్ళల్లో కారం చల్లి హత్యాయత్నానికి పాల్పడిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు తన పొలం చుట్టూ ఉన్న రైతుల భూములను అమ్మితే తనకే అమ్మాలని లేనిపక్షంలో కబ్జా చేస్తానంటూ బెదిరింపులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు నిందితులను కఠినంగా శిక్షించాలని మురళీకృష్ణ పై గతంలో అనేక కేసులు ఉన్నాయని ఆయా కేసుల్లో నిందితుడిగా ఉన్నప్పటికీ పోలీసులను మేనేజ్ చేస్తూ తప్పించుకొని తిరుగుతున్నారని ఆరోపించారు మురళి కృష్ణ ఆగడాలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవాలని కోరారు పల్లె సంజీవయ్య కుటుంబాన్ని కి బి ఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి పేర్కొన్నారు ఆయన వెంట నాయకులు వీర్ శెట్టి అశోక్ నగేష్ గౌడ్ బ్రహ్మానంద రెడ్డి ఉప్పరి దేవదాస్ తదితరులు ఉన్నారు

# మహిళలు స్వశక్తి తో ఎదగాలి





**మహిళా జాబ్ మేళలో ముప్పు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ అధ్యక్షులు....**

**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ మల్టీ నేషనల్ కంపెనీలో పదవ తరగతి ఉత్తీర్ణులైన మహిళలకు ఉద్యోగ అవకాశాల కోసం ఆదివారం నాగారంలోని ఎంవైఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో నాగారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో బ్లూ ఓషియన్, ఆదాబ్ హైదరాబాద్ సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన జాబ్ మేళాకి విశేష స్పందన లభించింది. ఆదాబ్ హైదరాబాద్ ఎడిటర్ వీరమల్ల సత్యం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. జాబ్ మేళా విజయవంతం కావడానికి సహకరించినా ముప్పు శ్రీనివాస్ రెడ్డికి బ్లూ ఓషియన్, ఆదాబ్ హైదరాబాద్ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు ఉద్యోగాల కల్పన కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ జాబ్ మేళాలో అధిక సంఖ్యలో మహిళలు ఉద్యోగ అవకాశాలు పొందడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు పంగ హరిబాబు, సుర్వి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు అన్నంరాజు సురేష్, సతీష్ గౌడ్, మంచాల ప్రవీణ్ కుమార్, చిన్నా (నర్సింగ్ రావు), సన్నీ యాదవ్, బ్లూ ఓషియన్ ప్రతినిధులు సుబ్బారావు, ఆదాబ్ హైదరాబాద్ ప్రతినిధులు రామకృష్ణ, కృష్ణ, భాస్కర్, వెంకటేష్ పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ,బీసీ రిజర్వేషన్ బిల్లు పై విజయోత్సవ ర్యాలీ...






**కప్రా, జవహర్ నగర్ (వాస్తవ తెలంగాణ న్యూస్):** ఈ రోజు మేడ్చల్ నియోజకవర్గం అంబేద్కర్ నగర్ రోజ్ గార్డెన్ నుండి బాలాజీ నగర్ అంబేద్కర్ విగ్రహం వరకు జవహర్ నగర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అధ్వర్యం లో బీసీ రిజర్వేషన్ల బిల్లు,ఎస్సీ వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించి న సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా తోటకూర వజ్రెష్ యాదవ్ పాల్గొని మహనీయుల విగ్రహాలతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమం లో జాహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గోనే మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు శంకర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినయ్ కుమార్,మహిళ అధ్యక్షురాలు విజయ, సదానంద్,మాజీ కార్పొరేటర్లు కంటెస్టెంట్ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిజెపి నేతలకు ఊహించని షాక్

**ఆపరేషన్ తెలంగాణ లో భాగంగా అధ్యక్షుడు నియామకంపై ఫోకస్**

**హైదరాబాద్ స్టేట్ పొలిటికల్ రౌండప్ (వాస్తవ తెలంగాణ దినపత్రిక):-** తెలంగాణ రాజకీయాల్లో కీలక సమీకరణాలు చోటు చేసుకుంటు న్నాయి.బీసీ కుల గణన,ఎస్సీవర్గీకరణ నిర్ణయాల ద్వారా సామాజి క వర్గాల వారీగా పట్టు పెంచుకునేందుకు సీఎం రేవంత్ కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు.మాజీ సీఎం కేసీఆర్ తిరిగి అధికా రంలోకి వస్తామని ధీమాగా చెబు తున్నారు.ఇదే సమయంలో బీజేపీ అలర్ట్ అయింది. ఏపీలో సక్సెస్ అయిన కూటమి తెలంగా ణ లోనూ అమలుపైన ఆలోచన చేస్తోంది.ఇక, బీజేపీరాష్ట్ర అధ్య క్షుడినియామకంలోఊహించని రాజకీయం తెరమీదకు వస్తోంది.

**ఆపరేషన్ తెలంగాణ**

దక్షిణాదిలో తెలంగాణ నుంచి తమ ఆపరేషన్ మొదలు పెట్టాలని బీజేపీ భావిస్తోంది. అందులో భాగంగా కీలక నిర్ణయాల ప్రకటనకు సిద్దమైంది. ఢిల్లీ కసరత్తు తెలంగాణ బీజేపీకి నూతన అధ్యక్షుడి నియామకం పైన త్వరలోనే ప్రకటన రానుంది. ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన పార్టీ నాయకత్వం వచ్చే వారం అధికారికంగా వెల్లడించనుంది. అందులో భాగంగా తెలంగాణలో సామాజిక సమీకరణాల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ బీసీ సీఎం నినాదం తీసుకొచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాలు దక్కించుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లోనూ అనూహ్యంగా ఎనిమిది సీట్లు దక్కటంతో తెలంగాణ పైన పట్టు చిక్కినట్లు భావిస్తున్న పార్టీ నాయకత్వం..పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి విషయంలో ఆచితూచి వ్యవహరిస్తోంది.

**బీజేపీ తాజా వ్యూహం**

బండి సంజయ్ ను తప్పించి ఆ స్థానంలో కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించిన తరువాత చోటు చేసుకున్న పరిణామాలతో ఇప్పుడు మరింత అలర్ట్ అవుతోంది. అధ్యక్షుడితో పాటుగా పార్టీలో కీలక మార్పులకు సమాయత్తం అయినట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. ఇక, పార్టీలో పలు జిల్లాల్లో నాయకుల మధ్య సమన్వయ లోపం ఉన్నట్లు పార్టీ గుర్తించింది. దీంతో, అందరినీ కలుపుకొని ముందుకెళ్లే నేతకు పార్టీ అధ్యక్ష బాధ్యతలు కేటాయించాలని డిసైడ్ అయింది. అధ్యక్షుడి ముదిరాజ్ వర్గానికి చెందిన ఎంపీ ఈటల రాజేందర్ పేరు ఖరారైనట్లు ప్రచారం సాగుతోంది. అయితే, ఈటెల రేపు ప్రకటన సమయంలో సీనియర్లు తుది ప్రయత్నాలు చేస్తున్నారు. అనూహ్యంగా మురళీధర్ రావు, డీకే అరుణ పేర్లు తెర మీదకు వచ్చాయి.



**కొత్త లెక్కలు**

కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి.. అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ గా ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఉండటంతో ఇప్పుడు రెడ్డి వర్గానికి అవకాశం ఉండదనే అభిప్రాయం వినిపిస్తోంది. దీంతో, బీసీ వర్గానికే అధ్యక్ష పదవి ఖాయమైనా.. రేసులో ఉన్న సీనియర్లకు ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారనేది పార్టీలో ఉత్కంఠ పెంచుతోంది. ఇదే సమయంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కు బీదర్లో దొంగ నోట్లు ముద్రించే ప్రింటింగ్ ప్రెస్ ఉందంటూ ఆరోపణలు గుప్పిం చారు. తాను బీజేపీ అధ్యక్ష రేసులో లేనన్నారు. ఇస్తే వద్దనని స్పష్టం చేశారు. అధ్యక్షుడిగా ఇప్ పటికే తానేంటో నిరూపించుకున్నానని తెలిపారు. కొంత మంది వ్యక్తులు కాబోయే అధ్యక్షుడు తామే అంటూ ప్రచారం చేసుకుంటున్నారని.. ఇలా ప్రచారం చేసుకోవడం పార్టీ క్రమశిక్షణకు వ్యతిరేకమని సంజయ్ చెప్పుకొచ్చారు. దీంతో.. ఇప్పుడు బీజేపీ అధ్యక్ష విషయంలో బీజేపీ తుది నిర్ణయం పైన ఉత్కంఠ పెరుగుతోంది

# పట్టు తప్పుతున్న... పల్లెల పాలన

**14 నెలలుగా అందని నిధులు.**
**పల్లె భారమంతా కార్యదర్శులపైన్ని...**
**ఒక్కొక్క కార్యదర్శి లక్షల్లో అప్పులు...**
**ఇబ్బందుల్లో పల్లె జనం.**

**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:**సంగారెడ్డి జిల్లాలో కార్యదర్శుల ఇబ్బందులు లక్షల్లో అప్పులు అసలు పల్లెలు దేశానికి పట్టు కొమ్మలు.. పల్లెలు బాగుంటేనే దేశం అభివృద్ధి చెందుతుంది అలాంటి పల్లెలు నేడు అభివృద్ధికి ఆముల దూరం లో నిలిచాయి.పంచాయతీలకు పాలకవర్గాలు లేక ప్రభుత్వం నిధులు రాక గ్రామ సమస్యలు దిష్టి వేస్తున్నాయి. పంచాయతీ లకు పాలకవర్గ గడువు ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనను కొనసాగిస్తుంది. దాంతో ప్రత్యేక అధికారు లు పర్యవేక్షణలో పంచాయతీ పాలన పడకేసింది గ్రామాల్లో సమ స్యలను పరిష్కరించేందుకు నిధులు లేక ప్రత్యేక అధికారుల పర్య వేక్షణ కరువై సమస్యలకు నిలయాలుగా పల్లెలు మారుతున్నాయి.

**అభివృద్ధికి నోచుకోని పల్లెలు....**

గ్రామపంచాయతీలలో పల్లె పాలన అభివృద్ధికి ఆమడ దూరంలో కొట్టుమిట్టాడుతుంది గడిచిన 14 నెలలుగా గ్రామాల్లో స్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులు లేకపోవడంతో ప్రజలకు సేవలు అందించేందుకు ప్రతి గ్రామ పంచాయతీకి ప్రభుత్వం ఒక స్పెషల్ ఆఫీసర్ని నియమిస్తూ పాలన గ్రామాల్లోకి తెచ్చింది. అప్పటినుండి పల్లెల్లో అభివృద్ధి అడుగంటి పోయింది.

**పల్లెల్లో కలిసి రాని స్పెషల్ పాలన.**

పల్లెల్లో నిధులు లేక పోవడంతో వీధి దీపాల ఏర్పాట్లు, పారిశు ద్ధం, మురుగు తాగునీటి సరఫరా వంటి ప్రధాన సమస్యలు పరిష్కరించేందుకు కార్యదర్శులపై ఆర్థిక భారం పడుతుంది. గ్రామాలలో అవసరమైన అనేక రకాల పనులు సకాలంలో ప్రజలకు అందించి గ్రామానికి ఆశగా ఉండవలసిన గ్రామపంచా యతీ స్పెషల్ ఆఫీసర్లు నామమాత్రంగా కార్యాలయాలకు ఆరకొరగా రావడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామపం చాయతీలకు అందవలసిన నిధులు రాకపోవడం, స్థానికంగా వసూలు కావలసిన ఇంటి పన్నులు, ఇతరత్రా పనులు గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు అధికారులు పరిష్కరించగా పోవడంతో పనులు కట్టేందుకు ప్రజలు ముందుకు రావడం లేదు గ్రామపం చాయతీలకు పన్నులు చెల్లించకపోవడంతో ఆర్థికంగా గ్రామపం చాయతీలు వెనుకబాటుకు కారణంగా చెబుతున్నారు.

**పాలకవర్గాలు లేకపోవడం....**

స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు జరిగి సర్పంచుల బాధ్యతలు స్వీకరించినట్లయితే కార్యదర్శులపై ఆర్థిక భారం తగ్గి పాలనపై దృష్టి సాధించేందుకు అవకాశం కలిగి ఉండేదని, ప్రస్తుతం స్థానికంగా ప్రజాప్రతినిధులు లేకపోవడం కార్యదర్శులు పని భారంతో పోటుగా ప్రజలకు కార్య దర్శులు పని భారంతో కావలసిన అవసరాలు తీర్చేందుకు గ్రామ ఖజానాలో డబ్బులు లేకపోవడం రావాల్సిన నిధులు గ్రామపంచాయతీకి విడుదల చేయకపోవడంతో గ్రామాల్లో కార్యదర్శి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతానికి చేసిన పనులను కూడా చెక్కులు పాస్ కావట్లేదని, రానున్న వేసవిలో ప్రజలు అవసరాలకు తగ్గట్టుగా త్రాగునీరు అందించాలంటే గ్రామాల్లో బోరు మోటర్లు పనిచేయవలసి ఉంటుందని అన్నారు. వాటికి రిపేర్ చేయించేందుకు కూడా గ్రామపంచాయతీలో నిధులు లేవని ఇట్టి పరిస్థితుల్లో తాము ఏమి చేయాలో అర్థం కాక పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో అధికారులు ముందుచూపుతో గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేసి కార్యదర్శులకు పని భారం తగ్గించాలని లేనిపక్షం లో తాము ప్రజా అవసరాలు తీర్చే లేమని అన్నారు. వెంటనే ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరుతున్నారు. గ్రామ పంచాయతీ ల కు నిధుల కొరత కారణంగా గ్రామాల్లో సమస్యలు కుప్పలు తిప్పలుగా పేరుకుపోయి ఇంతకాలం చిన్నచిన్న ఖర్చులకు జేబుల్లో నుంచి డబ్బులు వెచ్చించిన పంచాయతీ కార్యదర్శులు... ఇక తమవల్ల కాదంటూ చేతులు ఎత్తేస్తున్నారు. దీంతో గ్రామాల్లో వీధి దీపాలు వెలగకపోయినా బోరు మోటర్ పని చేయకపోయి నా డాక్టర్ తో డీజిల్ పోసుకోపోయినా వాటి ఫలితం ప్రజలు అనుభవించక తప్పని పరిస్థితులు నెలకొన్నాయని గ్రామాల్లో ఇంతకాలం కార్యదర్శులు సొంతగా వెచ్చించిన ఖర్చులు తిరిగి రాకపోగా. నగదు చెల్లించకుండా సామాగ్రిని ఇచ్చేందుకు షాపు లు నిర్వాహకులు నిరాకరిస్తుండటంతో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామాల్లో గ్రాండ్ వాటర్



తగ్గిపోయి నీటి సమస్య మొదలవడంతో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సేఫ్టీ కొరకు మరియు చెత్త సేకరణ చేసేందుకు డాక్టర్లకు డీజిల్ కొరత ఏర్పడడంతో విడతల వారిగా రెండు మూడు రోజులు కు ఒకసారి చెత్త సేకరణ చేస్తున్నారు. కార్యదర్శులు ఆందోళన..కార్యదర్శులు చేపట్టిన పనులకు బిల్లులను రాక లక్షల రూపాయలు పెండింగ్లో ఉన్నాయి కనీసం పారిశుద్ధ సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి కూడా పంచాయతీలో చెలిగవ్వలేదు.. ఈ విషయంలో అందువలన చేయడం వల్ల గత ఏడాది డిసెంబర్ వరకు ప్రభుత్వం జీతాలు మంజూరు చేసింది సర్పంచుల పదవీకాలం ముగిసి ప్రత్యేక అధికారుల వారంలోకి వెళ్లిన గ్రామపంచాయతీలకు. ఇప్పుడు ఆర్థిక భారం పెను సవాల్ గా మారింది దీంతో పంచాయతీల నిర్వహణ భారం కార్యదర్శిలపై పడింది. నిధులే పారిశుద్ధ్య పనులు, తాగునీటి సరఫరా ట్రాక్టర్ మెయింటెనెన్స్, డిజిల్, వాటర్ ట్యాంకర్లు, సెక్రటరీలు ఖర్చు చేస్తూ నెట్టుకొస్తున్నారు గత 14 నెలలుగా ఇదే పరిస్థితి ఉండడంతో ఒక్కొక్కరు మూడు లక్షల నుంచి ఆరు లక్షల దాకా అప్పులు చేశారని కార్యదర్శులు వాపోతున్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే 15 ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడం లేదు.

**ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి.**

గ్రామ పంచాయతీలకు నిధులు రాకపోవడంతో మా జీతాలు, సరిపోక అప్పులు తెచ్చి పనులు చేస్తున్నాం డాక్టర్ డీజిల్ మోటర్లు పైపులైన్లు రిపేర్ల కు మా జేబులో నుంచి ఖర్చు పెట్టడం కేంద్రం నిధులురావడం లేదు కనీసం రాష్ట్ర ప్రభుత్వం అయినా గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని కార్యదర్శులు కోరుతున్నారు.

# గీతంలో ఈనెల 27న ప్రతిష్టాత్మక టెడ్ఎక్స్

**హాజరు కానున్న మాజీ మంత్రి పళ్లంరాజు,**
**సౌరబ్ శుక్లా, అటికా, రథిన్ రాయ్, సుబ్బు**

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**మరో ప్రతిష్టాత్మక కార్యక్రమం టెడ్ఎక్స్కి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగ ణం వేదిక కానుంది. గీతం విద్యార్థిని దీక్షితా చెల్లాపిల్ల టెడ్ఎక్స్ గీతం హైదరాబాద్-2025 నిర్వహణ కోసం అనుమతి పొంది నట్టు స్టూడెంట్ లైఫ్ డైరెక్టరేట్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించింది. 'మార్పుకు ఉత్ప్రేరకాలు' ఇతివృత్తంగా నిర్వహిస్తున్న ఈ టెడ్ టాక్స్ లో విభిన్న రంగాలకు చెందిన అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు పాల్గొని, తమ ఆలోచనలను విద్యార్థులతో పంచుకోనున్నట్టు తెలియజేశారు. అనుభవజ్ఞుడైన విధాన రూపకర్తగా పేరొందిన కేంద్ర మానవ వనరుల అభివృద్ధి, రక్షణ శాఖల మాజీ మంత్రి ఎం.ఎం.పళ్లంరాజు ఈ కార్యక్రమం లో పాల్గొని,నాయకత్వం,విద్యా విధానం,పాలనలపై ఆలోచించద గిన దృక్పథాలను పంచుకోనున్నారు.న్యూస్ మొబైల్ వ్యవస్థాప



కుడు, ఎడిటర్-ఇన్-చీఫ్, పరిశోధనాత్మక జర్నలిస్టు, గ్లోబల్ ఫ్యాక్ట్-చెకర్ సౌరబ్ శుక్లా - జర్నలిజం, తప్పుడు సమాచారం, డిజిటల్ మీడియా విప్లవాలు గురించి వివరిస్తారు.ప్రముఖ పాత్రికేయురాలు అటికా అహ్మద్ ఫరూకి - ప్రజల అవగాహనను రూపొందించడం, అర్థవంతమైన మార్పు వైపు నడిపించడంలో మీడియా శక్తిపై చర్చించనున్నారు.ప్రఖ్యాత ఆర్థికవేత్త, భారతదేశ 13వ ఫైనాన్స్ కమిషన్ సలహాదారు డాక్టర్ రథిన్ రాయ్ %-% ఆర్థిక పరివర్తన, విధాన రూపకల్పన, స్థిరమైన వృద్ధి వ్యూహాలను వివరిస్తారు.లెర్నింగ్ కర్వ్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణాధికారి సుబ్బూ పరమేశ్వరన్ విద్య, విద్యార్థుల అభివృద్ధిని మార్చడంలో భావోద్వేగ మేధస్సు యొక్క కీలక పాత్రపై ప్రముఖంగా చర్చించనున్నారు.సినిమా, జర్నలిజం, రాజకీయాలు, క్రీడలు, డిజిటల్ ప్రభావంతో తమ అనుభవాలను పంచుకోనున్న ప్రముఖుల ప్రసంగాలు గీతం టెడ్ఎక్స్ ఆలోచించదగిన అనుభవాన్ని అందించగలదని ఆశిస్తున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఆకర్షణీయమైన సంభాషణలు, శక్తివంతమైన కథలు, భవిష్యత్తును రూపొందించే మార్గదర్శక ఆలోచనలకు బాటలు వేయగలవని వారు అభిలషిస్తున్నారు. ఈ ఉత్సాహభరిత కార్యక్రమంలో పాల్గొని, ఆయా అంశాలపై అవగాహనను ఏర్పరచుకోవాలని విద్యార్థులకు స్టూడెంట్ లైఫ్ డైరెక్టరేట్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# ఆలయ ముఖద్వారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం







**అనంతరం ఆలయ వార్షికోత్సవ పూజలు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నిర్వహించారు.**

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వందనపురి కాలనీలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం ముఖద్వారాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆలయ వార్షికోత్సవ పూజలు ఎమ్మెల్యే నిర్వహిం చారు.సొంత నిధులతో ఆలయ ముఖద్వారం నిర్మించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు.సంగారెడ్డి జిల్లా పటాన్చె రు నియోజకవర్గం గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి లో గల ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం నవహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన పూజా కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా దేవస్థానం పూజారులు వేద ఆశీర్వచనం అందించారు. స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. దేవాలయం అభివృద్ధికి ఎల్లప్పుడు సంపూర్ణ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి, ఆలయ ఈవో శశిధర్, షేక్ హుస్సేన్, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు.తదితరులు ఉన్నారు.

## నాకు ఏ పాపం తెలియదు అంటున్న డిబార్ అయిన పదవ తరగతి విద్యార్థిని బల్లెం ఝాన్సీలక్ష్మి

**పరీక్షకు అనుమతించకుంటే నాకు చావే శరణ్యం అంటున్నా విద్యార్థి**




**తెలంగాణస్టేట్ డిస్క్ మార్చి 25, (వాస్తవ తెలంగాణ దినపత్రిక ):-**నల్గొండ జిల్లా నకిరేకల్ లో పదవ తరగతి పరీక్ష పత్రం లీక్ అయిన వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్గా మారిం ది.స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరీక్షాకేంద్రంలో ప్రశ్నాపత్రం లీక్ అయ్యిందిగోడ దూకి పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించిన కొంతమంది వ్యక్తులు ప్రశ్నాపత్రాన్ని ఫొటో తీసుకుని వెళ్లారు. ఆపై జవాబులను జిరాక్స్ తీయించి పరీక్ష రాస్తున్న కొందరు విద్యార్థులకు అందించే ప్రయత్నం చేశారు.ఈ క్రమంలోనే పోలీసులు వారిని పట్టుకున్నారు.ఈ వ్యవహారంలో విద్యార్థిని ని డిబార్ చేయగా. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ ఆఫీసరును విధుల నుంచి తప్పించారు. అయితే పేపర్ లీక్ ఘటనలో తనకు ఏ పాపం తెలియదని విద్యార్థిని బల్లెం ఝాన్సీలక్ష్మి వాపోతుంది. ఎగ్జామ్ సెంటర్ లో కిటికీ పక్కన కూర్చుని పరీక్ష రాస్తుండగా.. ఇద్దరు యువకులు తనను బెదిరించి ఫోటో తీసుకున్నారని చెబుతోంది. ప్రశ్నాపత్రం చూపించకపోతే రాయితో కొడతామని బెదిరించారని వెల్లడించింది. అందుకే ఆ సమయంలో భయం వేసి, ఏం చేయాలో అర్థం కాక క్వశ్చన్ పేపర్ చూపించానని చెప్పింది.పేపర్ ను ఫొటో తీసుకుని యువకు లు అక్కడి నుంచి వెళ్లిపోయారని వివరించింది.పక్కన ఉన్నవారు కూడా ఏం కాదులే చూపించు అన్నారని ఇందు లో తన ప్రమేయం ఏమిలేదని కన్నీటి పర్యంతం అవుతోంది. దయచేసి తనను పరీక్ష రాసేం దుకు అనుమతించాలని.ఎవరో చేసిన దానికి తనను బలి చేయొద్దంటూ వేడుకుంటుంది. దయ చేసి మళ్లీ పరీక్షలురాసే అవకాశం కల్పించాలనికోరుతుంది.పరీక్షల్లో చూసి రాయాల్సిన అవస రం 5 తనకు లేదని విద్యార్థిని ఝాన్సీలక్ష్మి స్పష్టం చేసింది.ఎగ్జామ్ రాయనియ్యక పోతే తనకు చావే శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తోంది.తమ కూతురుని పరీక్ష రాయనివ్వాలని విద్యార్థిని తల్లిదండ్రులు సైతం కోరుతున్నారు.కూలీపనులు చేసుకుంటూ బిడ్డను చది విస్తున్నామని తన భవిష్యత్తును అంధకారం చేయొద్దని వేడుకుంటున్నారు.ఇక ఈ ఘటనలో పోలీసులు 11 మందిపై కేసు నమోదు చేయగా ఇప్పటికే ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు సమా చారం.నాకు ఏ పాపం తెలియదు అంటున్న డిబార్ అయిన పదవ తరగతి విద్యార్థిని బల్లెం ఝాన్సీలక్ష్మి

## పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు చేదు అనుభవం :- చరణ్ తేజ ప్రముఖ న్యాయవాది

**పరీక్షా కేంద్రం చుట్టూ తీవ్ర దుర్గంధంతో విద్యార్థులకు తప్పని తిప్పలు**
**మున్సిపల్ అధికారులు పట్టించుకోని సమస్యని పరిష్కరించాలి**
**విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు**





**దుబ్బాక, (వాస్తవతెలంగాణదినపత్రిక):-** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో దుబ్బాక పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులకు చేదు అనుభవం ఎదురయింది పరీక్షా కేంద్రం చుట్టూ తీవ్రదుర్గంధంతో చనిపోయిన జంతువుల కళేబరాల తో దర్శనమిస్తూ ఇబ్బందులకు గురవుతున్న విద్యార్థులు మరియు వారి వారి పక్షాన మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకుని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా తీసుకోవాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉన్నదని ప్రముఖ న్యాయవాది చరణ్ తేజ పేర్కొన్నారు

## శ్రీ శ్రీ శ్రీ పలుగుమిది నల్లపోచమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్



**హత్నూర,వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం,శేర్ ఖాన్ పల్లి పల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ పలుగుమిది నల్లపోచమ్మ దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కాట సుధాని ఘనంగా సన్మానించారు.

## ఆల్బుఖరా పండ్లు కనిపిస్తే విడిచిపెట్టకుండా తెచ్చి తినండి.. ఎందుకంటే..?



మార్కెట్లో మనకు రకరకాల పండ్లు దర్శనం ఇస్తుం టాయి. వాటిల్లో ఆల్బుఖరా పండ్లు కూడా ఒకటి. ఇవి చూసేందుకు ఎరుపు రంగులో ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. టేస్ట్ కూడా పుల్లగా భలేగా ఉంటుంది. ఈ పండ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. ఆల్బుఖ రా పండ్లు చూసేందుకు ఆకర్షణీయంగా కనిపించడమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తా యి. ఈ పండ్లను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక పోషకాలను పొందవచ్చు. పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. ఆల్బుఖరా పండ్లను చూడగానే చాలా మందికి నోరూరి పోతుంది. వీటిని చాలా మంది అంతగా పట్టించుకోరు. కానీ ఈ పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.షుగర్ లెవల్స్కు చెక్..ఆల్బుఖరా పండ్లలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటా యి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు.సాధారణంగా ఇతర పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతా యి. కానీ ఆల్బుఖరా పండ్లను తింటే మాత్రం రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లను తింటే షుగర్ లెవల్స్ను తగ్గించుకోవచ్చు. ఆల్బుఖరా పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువ. కనుక డయాబెటిస్ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో ఉపయోగపడతాయి.జ్వరం తగ్గుతుంది..ఆల్బుఖరా పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది.

## రాత్రిపూట చపాతీ మీరు తింటున్నారా..? ఆరోగ్యానికి మంచిదేనా..?



చపాతీ రాత్రి భోజనానికి మంచి ఎంపిక. ఇందులో అధిక ఫైబర్ ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించి, ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది. బరువు తగ్గే లక్ష్యంతో ఉన్నవారికి చపాతీ మేలు చేస్తుంది. అయితే తగిన పరిమితిలో తీసుకోవడం అవసరం. మరీ ఎక్కువగా తింటే అనవసర సమస్యలు వస్తాయి. మనలో చాలా మంది రాత్రి భోజనానికి చపాతీకి ప్రాధాన్యత ఇస్తారు. చపాతీలో ఫైబర్ పుష్కలం గా ఉండటం వల్ల రాత్రి చపాతీ తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. తద్వారా రాత్రిపూట చిరుతిండిని తగ్గించవచ్చు. మరింతగా రాత్రి సమయంలో కడుపుని తేలికగా ఉంచటంలో చపాతీ ముఖ్యపాత్ర పోషిస్తుంది. ఇప్పుడు రాత్రిపూట చపాతీ తినడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.చపాతీలో ఉండే గోధుమల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ ఫైబర్ మీ ఆకలిని తగ్గిస్తుంది. కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఫైబర్ అధికంగా ఉన్న ఆహారం తినడం వలన ఎక్కువసేపు తినాలనిపించదు. రాత్రిపూట మీరు తక్కువ శారీరక చురుకుదనంతో ఉన్నప్పుడు ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.చపాతీకి ఇతర ధాన్యాలతో పోలిస్తే తక్కువ గ్లైసెమిక్ సూచిక ఉంటుంది. ఉదాహరణకు తెల్ల బియ్యం రక్తంలో చక్కెరను త్వరగా పెంచుతుంది. కానీ చపాతీ రక్తంలో చక్కెరను నెమ్మదిగా విడుదల చేస్తుంది. ఇది రక్తంలో చక్కెర పెరగడం, తగ్గడం వంటి సమస్యలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఉపకారం చేస్తుంది.చపాతీలో ఉన్న ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల పేగుల కదలిక సజావుగా ఉంటుంది. మలబద్ధకం వంటి సమస్యలు నివారించబడతాయి. రాత్రిపూట అసౌకర్యం, ఉబ్బరాన్ని తగ్గించడానికి చపాతీ సహాయకంగా ఉంటుంది.బియ్యం లాంటి ఇతర ఆహారాలతో పోలిస్తే చపాతీ తేలికగా ఉంటుంది. ఇది రాత్రిపూట జీర్ణం కావడానికి సులభంగా ఉంటుంది. బియ్యం కంటే తేలికగా జీర్ణం అయ్యే గుణం ఉండటం వల్ల రాత్రిపూట కడుపులో భారంగా లేకుండా ఉంటుంది.చపాతీ తినడం మీ బరువు నిర్వహణలో కూడా సహాయపడుతుంది. చపాతీ తగిన మోతాదులో తింటే అది మీకు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఎక్కువగా తినకుండా నిరోధిస్తుంది.ఈ విధంగా మీరు మీ బరువును సరిగా నియంత్రించుకోవచ్చు. చపాతీని ఆరోగ్యకరమైన ఆహారంగా పరిగణించవచ్చు. కానీ ఎక్కువగా తినడం కేలరీలు అధికంగా ఉండే పరిస్థితిని కలిగిస్తుంది. కాబట్టి మీకు కావలసినంత మాత్రమే తినడం ద్వారా మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

## ప్రతి రోజూ బొప్పాయి తింటున్నారా..? దీనిని ఎవరు తినకూడదో తెలుసా..?



బొప్పాయి ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచి, చర్మాన్ని అందంగా ఉంచుతుంది. గుండె ఆరోగ్యానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. కానీ ఎక్కువగా తీసుకుంటే కొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఇప్పుడు బొప్పాయి తీసుకోవడం వల్ల కలిగే లాభాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకుందాం. బొప్పాయిలో పాపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది శక్తివంతమైన అలెర్జీ కారకం. కొంతమంది కి ఎక్కువ మోతాదులో బొప్పాయి తినడం వల్ల అలెర్జీ లక్షణాలు కనిపించవచ్చు. ఎక్కువ పాపైన్ తీసుకోవడం వల్ల చర్మంపై దద్దుర్లు, నోటి గందరగోళం, వాంతులు వంటి సమస్యలు తలెత్తవచ్చు. కాబట్టి అలెర్జీకి గురయ్యే అవకాశమున్నవారు ఎక్కువగా బొప్పాయి తినకపోవడం మంచిది.బొప్పాయిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు చాలా సహాయపడుతుంది. అయితే ఎక్కువ మోతాదులో ఫైబర్ తీసుకుంటే రక్తంలో నీటి శాతం తగ్గిపోవడం వల్ల విరేచనాలు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు రావచ్చు. జీర్ణక్రియ సరిగా లేకపోవడం వల్ల మలబద్ధకం కూడా ఎదురవుతుంది. అందువల్ల ఫైబర్‌ను సమతుల్యంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది.గర్భిణీ స్త్రీలు పండని లేదా సగం పండిన బొప్పాయిని తినకూడదు. బొప్పాయిలోని పాపైన్ గర్భిణీ స్త్రీల శరీరంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. ఇది కడుపులోని బిడ్డకు హాని కలిగించే ప్రమాదం ఉంది. కాబట్టి గర్భిణీ స్త్రీలు పూర్తిగా పండిన బొప్పాయినే తినాలి లేదా డాక్టర్ సలహా తీసుకుని తీసుకోవడం మంచిది.కడుపు సమస్యలతో బాధపడేవారు బొప్పాయిని తరచూ తినకపోవడమే మంచిది. బొప్పాయిలోని ఫైబర్ అధికంగా ఉండడం వల్ల కడుపు సమస్యలను పెంచే అవకాశాలు ఉంటాయి. కడుపులో మంట లేదా ఇతర సమస్యలు ఉన్నవారు బొప్పాయిని పరిమితంగా తీసుకోవాలి.మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారు, అలెర్జీ ఉన్నవారు బొప్పాయి తినడానికి ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. బొప్పాయిలో ఉండే కొన్ని రసాయనాలు ఈ సమస్యలను తీవ్రతరం చేసే ప్రమాదం ఉంది. అందువల్ల ఈ పరిస్థితుల్లో ఉన్నవారు బొప్పాయి తినేటప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి.

## పటిక బెల్లం తినడం వల్ల ఇన్ని లాభాలు ఉన్నాయా..? ఎన్నో వ్యాధులను నయం చేసుకోవచ్చు.



పటిక బెల్లం.. దీని గురించి అందరికీ తెలుసు. దీన్ని ఎక్కువగా సోంపు గింజలతోపాటు తింటుంటారు. అయితే ఆయుర్వేద పరంగా పటిక బెల్లం ఎంతో ప్రాధాన్యతను కలిగి ఉంటుంది. పలు ఔషధాల తయారీలో, పలు వ్యాధులను నయం చేసేందుకు పటికబెల్లం ఉపయోగిస్తారు. ఇది చక్కెర లాగా తియ్యగా ఉంటుంది. కానీ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. పటిక బెల్లాన్ని తినడం వల్ల మనం అనేక లాభాలను పొందవచ్చు. భోజనం చేసిన అనంతరం చిన్న పటిక బెల్లం ముక్కను తింటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. కడుపు ఉబ్బరం సమస్య నుంచి బయట పడవచ్చు. గ్యాస్ ఏర్పడదు. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి కూడా ఉండదు.పటిక బెల్లాన్ని తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఆయుర్వేద ప్రకారం పటిక బెల్లం మన శరీరానికి చలువ చేసే గుణాన్ని కలిగి ఉంటుంది. అందువల్ల పటిక బెల్లం కలిపిన నీళ్లను వేసవిలో తాగుతుంటే వేడి నుంచి ఉపశమనం లభిస్తుంది. వేసవి తాపం తగ్గుతుంది. శరీరం కోల్పోయిన ద్రవాలు, ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందవచ్చు. డీహైడ్రేషన్ సమస్య తగ్గుతుంది. పటిక బెల్లాన్ని తినడం వల్ల గొంతులో మంట, నొప్పి, గొంతు గరగరగా ఉండడం వంటి సమస్యలు తగ్గుతాయి. దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. శ్వాస నాళాలు క్లియర్ అవుతాయి. గాలి సరిగ్గా ఆడుతుంది. శ్వాస తీసుకోవడంలో ఉండే ఇబ్బందులు తొలగిపోతాయి.రక్తహీనతకు..శ్వాస సమస్యల నుంచి ఉపశమనం పొందాలంటే పటిక బెల్లాన్ని గోరు వెచ్చని టీ లేదా పాలతో తీసుకోవాల్సి ఉంటుంది. ఇక పటిక బెల్లాన్ని తింటే ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. పటిక బెల్లం నోట్లో ఉండే బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది. కనుక భోజనం చేసిన తరువాత దీన్ని తింటే నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. పటిక బెల్లాన్ని ఉదయం గోరు వెచ్చని నీటిలో కలిపి తాగితే శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా మారుతారు. బద్ధకం పోతుంది. రోజంతా చురుగ్గా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి.ద మోతాదులోనే తినాలి పటిక బెల్లాన్ని తినడం వల్ల శరీరం తాజాదనపు అనుభూతి చెందుతుంది. ఉత్సాహంగా మారుతారు. చురుగ్గా ఉంటారు. ఈ విధంగా పటిక బెల్లం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు పటిక బెల్లాన్ని తీసుకోకూడదు. పటిక బెల్లం ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ దీన్ని అతిగా తినరాదు. పటిక బెల్లాన్ని మోతాదుకు మించి తింటే దుష్పరిణామాలు కలుగుతాయి

## డంపింగ్ యార్డ్ పై ఇందిరాపార్క్ వద్ద జేపీసీ నాయకుల ధర్నా







**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**నల్లవల్లిలో డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమ రిలే నిరాహార దీక్ష 48వ రోజుకు చేరుకుంది. హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ కి దాదాపుగా 300 మందితో ప్యారా నగర్ డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. నల్లవల్లి ప్యారా నగర్ డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని చలో హైదరాబాద్ సందర్భంగా ధర్నా చౌక్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నాలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్. వీరయ్య, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రాములు, జేపీసీ చైర్మన్ జైపాల్ రెడ్డి, జేపీసీ నాయకులు తదితరులు పాల్గొని ప్రసంగించారు ఈ కార్యక్రమంలో జేపీసీ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, విజయ రామకృష్ణ, రాజు గౌడ్, సురేష్, శ్రీశైలం కుమ్మరి అంజి ప్రభుగౌడ్,మహేష్,రవి లక్ష్మణ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్చెరు











**సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**
**ముస్లింల సంక్షేమానికి సంపూర్ణ సహకారం**
**గంగా జమున తెహజీబ్ తెలంగాణా సంస్కృతి**
**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**అన్ని మతాల సారాంశం ఒక్కటే**
**ప్రముఖ వక్త బ్రదర్ షఫీ**
**ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో భారీ ఇఫ్తార్ విందు**
**అధిక సంఖ్యలో హాజరైన ముస్లిం సోదరులు, సీనియర్ నాయకులు**

**పటాన్ చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**మినీ ఇండియా గా పేరొంది న పటాన్చెరు నియోజకవర్గం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కులం మతం ప్రాంతాలకు అతీతంగా పరమత సహనం పెంపొందిస్తున్నామని తెలిపారు. ముస్లింల అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.. సొంత నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా మసీదులు, అశీర?నాలు నిర్మించడం జరిగిందని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకుని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వక్త, బ్రదర్ షఫీ పరమత సహనంపై ప్రత్యేకంగా బోధనలు చేశారు. అన్ని మతాల సారాంశం ఒక్కటేనని.. కష్టనష్టాలలో ఒకరికొకరు అండగా నిలవాలని కోరారు. ప్రపంచంలోనే భారతదేశం విభిన్నమైనదని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ రంజాన్ పర్వదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముస్లింలకు తగు ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాలి అనిల్ కుమార్, నియోజకవర్గ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, ముస్లింలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ అలవాట్లు మీకుంటే.. దరిద్ర దేవత మీ నెత్తి మీద నాట్యం చేయడం ఖాయం..!



విజయానికి అతిపెద్ద అడ్డంకి మీ పరిస్థితులు, విద్య, నేపథ్యం కాదు మీ మీద మీకుండే నమ్మకం. సామర్థ్యాలపై సందేహం, అభద్రతాభావం విజయాన్ని అడ్డుకుంటాయి. మీరు మిమ్మల్ని నమ్మకపోతే ఇతరులు కూడా నమ్మరు. స్వయం నమ్మకాన్ని పెంచుకోండి, మీరు కోరుకున్న విజయవంతమైన వ్యక్తిగా మిమ్మల్ని ఊహించుకోండి. నమ్మకం ఉంటే అన్నీ సాధ్యమే.

మనలో చాలా మంది ధనవంతులు కాకుండా అడ్డుకునే అలవాట్లను కలిగి ఉంటాం. ఈ అలవాట్లు మీ కృషిని వేస్ట్ చేసి, ఆర్థిక, వ్యక్తిగత విజయాన్ని అడ్డుకుంటాయి. ఈ అలవాట్లను మార్చుకోకపోతే ధనవంతుడు కావడం లేదా జీవితంలో విజయం సాధించడం కలగానే మిగిలిపోతుంది. మరి మన ఎదుగుదలను అంతలా కిందకి దిగజార్చే అలవాట్లేంటో మీరూ తెలుసుకోండి..

**1. ఆదాయానికి మించి ఖర్చులు**

ఖరీదైన కార్లు, డిజైనర్ దుస్తులు, లేటెస్ట్ గాడ్జెట్లతో షోఆఫ్ చేసే వారు చాలా మంది ఉన్నారు. కానీ అప్పులు మాత్రం వేగంగా పెరుగుతాయి. ఆదాయానికి మించి ఖర్చు చేయడం ధనవంతుడు కావడానికి అతిపెద్ద అడ్డంకి. నిజమైన ధనవంతుడు షోఆఫ్‌తో కాదు, తెలివైన ఆర్థిక నిర్ణయాలు, ఆదాయానికి తగ్గట్టు జీవించడం, భవిష్యత్తు కోసం ఆదా చేయడం ద్వారా సాధ్యమవుతుంది. ఈ అలవాటును వదిలించుకోవడం కష్టమైనా, మీ భవిష్యత్తు బాగుంటుంది.

**2. వ్యక్తిగత అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం**

కాలేజీ పూర్తయిన తర్వాత నేర్చుకోవడం ఆపేస్తే విజయం దూరమవుతుంది. విజయవంతమైన వ్యక్తులు ఎప్పటికీ నేర్చుకోవడం ఆపరు. పుస్తకాలు చదువుతారు, సెమినార్లకు హాజరవుతారు, కొత్త నైపుణ్యాలు నేర్చుకుంటారు. వ్యక్తిగత అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తే కెరీర్, ఆదాయం స్థిరంగా ఉండిపోతాయి. మీలో పెట్టుబడి పెట్టడం అనేది ధనవంతుడు, విజయవంతుడు కావడానికి ముఖ్యమైన అలవాటు.

**3. స్పష్టమైన లక్ష్యాలు లేకపోవడం**

1970లలో హార్వర్డ్ అధ్యయనం ప్రకారం, స్పష్టమైన, రాతపూర్వక లక్ష్యాలు ఉన్న 3% విద్యార్థులు 10 సంవత్సరాల తర్వాత మిగిలిన 97% కంటే 10 రెట్లు ఎక్కువ సంపాదించారు. లక్ష్యాలు లేకపోతే విజయం కలలాగే మిగిలిపోతుంది. స్పష్టమైన లక్ష్యాలను రాసుకోండి, ఎప్పటికప్పుడు సమీక్షించండి. ఇది విజయానికి సరళమైన మార్గం.

**4. రిస్క్ తీసుకోవడానికి భయపడటం**

రిస్క్ లేకపోతే రివార్డ్ ఉండదు. విజయవంతం కాని వ్యక్తులు తప్పులు, వైఫల్యం, అనిశ్చితికి భయపడి కంఫర్ట్ జోన్‌లోనే ఉంటారు. కానీ విజయంలో రిస్క్ అనేది అంతర్భాగం పెట్టుబడి, వ్యాపారం, కొత్త కెరీర్ మార్గంలో రిస్క్ తప్పదు. రిస్క్‌ను నివారించడం కాదు, తెలివిగా నిర్వహించడం నేర్చుకోండి. ధైర్యంగా రిస్క్ తీసుకోండి, అది పెద్ద రాబడిని ఇస్తుంది.

**5. కృతజ్ఞత లేకపోవడం**

ఎక్కువ కోరుకునే లోపు, ఇప్పటికే ఉన్న దానికి కృతజ్ఞత లేకపోతే విజయం దూరమవుతుంది. కృతజ్ఞత అనేది మనస్తత్వంప్రతి అనుభవం, సంఘటన, క్షణం విలువను గుర్తించడం. అధ్యయనాల ప్రకారం, కృతజ్ఞత సంతోషం, ఆరోగ్యం, ధనవంతుడు కావడానికి దోహదపడుతుంది. రోజూ కృతజ్ఞతను పాటించండి, అది సమృద్ధిని ఆకర్షిస్తుంది.

**6. పరిపూర్ణత వాదం**

పరిపూర్ణత కోసం ఎదురుచూస్తే అవకాశాలు కోల్పోతారు. పరిపూర్ణత వాదం వల్ల ప్రాజెక్ట్‌లు, నిర్ణయాలు ఆలస్యమవుతాయి. ఎప్పటికీ సంతృప్తి చెందకపోవడం, లోపాలు మాత్రమే చూడడం విజయానికి అడ్డుపడుతుంది. "పరిపూర్ణం కంటే పూర్తి చేయడం ముఖ్యం" అని గుర్తుంచుకోండి. చర్య తీసుకోండి, మార్గంలో సరిదిద్దుకోండి.

**7. ఆరోగ్యం, సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేయడం**

వేగవంతమైన జీవితంలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం సర్వసాధారణం.భోజనం మానడం,వ్యాయామం చేయకపోవడం, రాత్రి పని చేయడం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది. ఆరోగ్యం లేకపోతే ధనవంతుడైనా ఆనందించలేరు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ప్రాధాన్యతగా తీసుకోండివ్యాయామం, సమతుల ఆహారం, ధ్యానం, విశ్రాంతి ముఖ్యం. ఆరోగ్యవంతమైన జీవితమే నిజమైన ధనవంత జీవితం.

## తెలంగాణ భక్తులకు శ్రీవారి దర్శనాలు ప్రారంభం తొలిరోజు ఎంతమందో తెలుసా



**తిరుమల:**కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుడిని తెలంగాణ నుంచి వచ్చే భక్తులు సిఫార్సు లేఖలపై దర్శించుకునే విషయంలో అడ్డంకులన్నీ తొలగిపోయాయి. దీంతో ముందుగా చెప్పినట్లే టీటీడీ ఇవాళ్టి నుంచి తెలంగాణ నుంచి సిఫార్సు లేఖలతో వస్తున్న భక్తులకు శ్రీవారి దర్శన భాగ్యాన్ని కల్పిస్తోంది. తిరుమలకు తెలంగాణ భక్తులు వెళ్లే విషయంలో అక్కడి సీఎం రేవంత్ రెడ్డి తాజా వ్యాఖ్యల నేపథ్యంలో వీరి దర్శనాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.తెలంగాణా ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై మొదటిరోజు శ్రీవారిని భక్తులు దర్శనం చేసుకున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఇవాళ ఓ ట్వీట్ చేశారు. తొలిరోజు 550 నుండి 600 మంది వరకు తెలంగాణా లెటర్స్ పై విఐపీ బ్రేక్ దర్శనాలను కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. శ్రీవారి దర్శనభాగ్యం కల్పించిన సీఎం చంద్రబాబు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు గారికి ఉన్నతాధికారులకు భక్తులు ధన్యవాదాలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. మంచి దర్శనం, వసతి కల్పిస్తున్న టీటీడీ అధికారులకు భక్తులు కృతజ్ఞతలు తెలుపుతున్న వీడియోను కూడా ఆయన షేర్ చేశారు.తెలంగాణా ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై మొదటిరోజు శ్రీవారిని దర్శనం చేసుకున్న భక్తులుతొలిరోజు 550 నుండి 600 మంది వరకు తెలంగాణా లెటర్స్ పై విఐపీ బ్రేక్ దర్శనాలు కేటాయించిన టీటీడీవాస్తవానికి తెలంగాణ ప్రభుత్వ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై శ్రీవారి దర్శనానికి భక్తుల్ని టీటీడీ అనుమతించే సంప్రదాయం ఎప్పటి నుంచో ఉంది. కానీ ఈసారి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీటిని నిలిపేసింది. ఆ తర్వాత తెలంగాణ ప్రభుత్వ సంప్రదింపుల తర్వాత దీన్ని పునరుద్దరించింది. ఇప్పుడు వారానికి రెండు రోజుల్లో ఇలా సిఫార్సు లేఖలపై దర్శనాలకు టీటీడీ అనుమతిస్తోంది. ఆదివారం, సోమవారం సిఫార్సు లేఖలను తీసుకుని, సోమ, మంగళవారాలు భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించనుంది. అది కూడా ఒక ప్రజా ప్రతినిధి ఒక సిఫార్సు లేఖను మాత్రమే అనుమతించనుంది. ఒక లేఖపై ఆరుగురికి మించకుండా శ్రీవారి దర్శనం కల్పించనుంది.

## రేషన్ కార్డులపై బిగ్ అప్డేట్ అవి రద్దు, పథకాలు దక్కాలంటే

**అమరావతి :**ఏపీ ప్రభుత్వం రేషన్ కార్డు దారులకు బిగ్ అప్డేట్ ఇచ్చింది. కొత్త రేషన్ కార్డుల జారీ పైన ఇప్పటి కే ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇదే సమయంలో బోగస్ కార్డుల ఏరివేతకు నిర్ణయించింది. ఇక, కార్డుల జారీతో పాటుగా.. పథకాలకు రేషన్ కార్డులు ప్రామాణికం కావటంతో కొనసాగింపు.. కొత్తవి జారీ పైన ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తోంది. ఇదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుదారులు ఈ నెల 31లోపు ఇకెవైసి ప్రక్రియ పూర్తి చేయాలని అన్ని జిల్లాల యంత్రాంగానికి ప్రభుత్వం తాజా ఆదేశాలు జారీ చేసింది.

ప్రభుత్వం తాజా ఆదేశాలుఏపీలో కొత్త రేషన్ కార్డుల కోసం లక్షలాది మంది నిరీక్షిస్తున్నారు. గత ఏడాది కాలంలో రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు కాలేదు. ప్రభుత్వం అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలకు రేషన్ కార్డు ప్రాతిపదిక కావటంతో.. పథకాల లబ్ధి దారులు



ఈ కార్డుల మంజూరు కోసం ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తున్నారు. అదే సమయంలో కార్డుల్లో మార్పుల చేర్పుల కోసం పెద్ద సంఖ్యలో లబ్ది దారులు నిరీక్షిస్తున్నారు. అర్హత లేకుండా కార్డులు పొందిన వారివి తెలిగించేలా ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో సర్వే చేస్తోంది. ఇక, ఇప్పుడు రేషన్ కార్డుల లబ్దిదారులు ఈ కేవైసీ తప్పని సరిగా చేసుకొనేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాలశాఖ కమిషనరు సౌరబ్‌గౌర్ ఆదేశించారు.ఈ కేవైసీ డెడ్ లైన్ఇకెవైసి యూనిట్లు రేషన్ డీలర్లు, తహశీల్దార్లు, డిఎస్ఒల లాగిన్‌లలో యూనిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోని మొబైల్ యాప్, రేషన్ షాపుల్లోని ఈ పోస్ పరిక రాల ద్వారా అప్‌డేట్ చేసుకోవచ్చన్నారు. ఐదేళ్లలోపు పిల్లలకు ఇకెవైసి నుంచి మినహాయింపు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలో రేషన్ కార్డుల ఈకేవైసీ ప్రక్రియ జోరుగా సాగు తున్నది. ఈకేవైసీ ప్రక్రియతో ప్రస్తుతం ఉన్న రేషన్‌కార్డుల ప్రక్షాళనతో పాటు బోగస్ ఏరివేతకు అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. రేషన్‌కార్డుల్లోని లబ్ధిదారులందరి బయోమెట్రి క్ నమోదు చేయడంతో దాదాపుగా కార్డులు ప్రక్షాళన జరిగి వాస్తవ లబ్ధిదారులకు మాత్రమే రేషన్ పంపిణీ చేసేందుకు అవకాశం కలుగుతుందని డీలర్లు అంటున్నారు.ప్రస్తుతం ప్రభుత్వ యంత్రాంగం చేపడుతున్న ఈకేవైసీని లబ్ధిదారులు చేయించకుంటే వారి కార్డు రద్దే అవశాలున్నాయని ప్రచారం సాగుతోంది. ఈకేవైసీ జరగని కారణంగా ఆ రేషన్‌కార్డు రద్దు జాబితాలో చేరుతుందని చెబుతున్నారు. దీంతో, రేషన్‌కార్డు లబ్ధిదారులు విధిగా ఈకేవైసీ చేయిం చుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారులు కోరుతున్నారు. దాదాపు 30 శాతం కార్డులకు ఇప్పటి కీ ఈ కేవైసీ పూర్తి కాలేదని సమాచారం. దీని కారణంగానే జిల్లా యంత్రాంగానికి తాజాగా ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి. వచ్చే మే నెల నుంచి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలు దిశగా కసరత్తు చేస్తోంది. ముందుగా లబ్ధి దారుల ఖరారులో భాగంగా రేషన్ కార్డులను ప్రామాణికం గా భావిస్తున్నారు. దీంతో.. ఇప్పుడు రేషన్ కార్డుల కొనసాగింపు.. పథకాల లబ్దిదారుల ఎంపికలో ఈ కార్డులు - ఈ కేవైసీ ప్రక్రియ కీలకంగా మారుతోంది.

## తెలంగాణలో మంత్రివర్గం విస్తరణ కన్ఫార్మ్ ఛాన్స్ దక్కించుకునేది వీరే



**ఢిల్లీ :**తెలంగాణలో గత కొంతకాలంగా హాట్ టాపిక్ గా నడుస్తున్న మంత్రివర్గం విస్తరణ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తవుతుండగా.. 40వ సారి ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి పయణమయ్యారు. ఈ క్రమంలోనే ఉగాది సందర్భంగా మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారు చేసినట్టు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలు హస్తినకు వెళ్లారు. ముందుగా కేసీ వేణు గోపాల్ తో నేతలంతా సమావేశం కానున్నారు. దీంతో ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కొత్త కార్యవర్గం, నామినేటెడ్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ వస్తుందని భావిస్తున్నారు.

భారత రాజ్యాంగం ప్రకారం, రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రుల సంఖ్య అసెంబ్లీ సభ్యుల మొత్తం సంఖ్యలో 15 శాతం ఉండాలి. ఈ ప్రకారం తెలంగాణలో 18 మందికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉంది. కానీ ప్రస్తుతం రాష్ట్ర క్యాబినెట్‌లో 12 మంది మాత్రమే ఉన్నారు. దీంతో ఖాళీగా ఉన్న 6 మంత్రి పదవులను ఈసారి అనౌన్స్ చేస్తారని పొలిటికల్ వర్గాల్లో జోరుగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికే మంత్రివర్గ విస్తరణ.. పదవుల పైన ఢిల్లీ నేతలు ప్రతిపాదనలు కోరగా రాష్ట్ర నేతలు సమర్పించారు. ఇప్పుడు ఆ పేర్ల పైన సామాజిక - ప్రాంతీయ సమీకరణాలతో కూర్పు దిశగా కసరత్తు పూర్తి అయ్యిందని సమాచారం.అయితే ఇప్పుడు ఎవరికి మంత్రి పదవులు దక్కుతాయోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## లేటు వయసులో ఆ ప్రపంచ కుబేరుడి మరో పెళ్లి

**ఇటలీ :**మనవళ్లు, మునిమనవళ్లు తిన్నా తరగని ఆస్తి సంపాదించాడు. అమెరికా నుంచి ఇండియా దాకా 'అమెజాన్'ను బ్రాండ్ లా తీర్చిదిద్దాడు. ఒక రోజు వ్యాపారానికే కోట్లు వచ్చిపడుతాయి. అంత డబ్బుతోనే ప్రపంచ కుబేరుల్లో టాప్ 10లో జెఫ్ బెజోస్ ఉన్నారు. ఈ అమెజాన్ అధినేతకు అన్నీ ఉన్నాయి. కానీ విడాకులతో భార్య లోటు ఏర్పడింది. అందుకే 61 ఏళ్ల వయసులో మరో పెళ్లికి రెడీ అయ్యాడు ఈ కుబేరుడు.. కోటీశ్వరుడు మరీ.. ఎన్నైనా పెళ్లి చేసుకుంటాడు అంటూ అందరూ కామెంట్స్ చేస్తున్నారు.పపంచంలోనే రెండో అత్యంత సంపన్నుడు, ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ మరోసారి వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు తెలుస్తోంది. 2023లో తన ప్రియురాలు లారెన్ శాంచెజ్‌తో నిశ్చితార్థం చేసుకున్న ఆయన త్వరలోనే ఆమెను పెళ్లాడనున్నారని సమాచారం. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.., ఈ వేసవిలో ఇటలీలో వీరి వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరగనుంది.వెనిస్ నగరంలో ఈ వేడుక జరగనుందని తెలుస్తుండగా, మరికొన్ని వర్గాలు మాత్రం బెజోస్‌కు ఇటలీ తీరంలో ఉన్న 500



మిలియన్ డాలర్ల విలువైన విలాసవంతమైన నౌకలో జూన్‌లో వివాహం జరగవచ్చని పేర్కొంటున్నాయి. గత ఏడాది ఫ్రాన్స్‌లో విహారయాత్రకు వెళ్లిన సమయంలో బెజోస్ లారెన్‌కు దాదాపు 2.5 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 21 కోట్లు) విలువైన గులాబీ రంగు వజ్రాల ఉంగరం ఇచ్చి ప్రపోజ్ చేసినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి.54 ఏళ్ల లారెన్ శాంచెజ్ గతంలో జర్నలిస్టుగా పనిచేశారు. ప్రస్తుతం ఆమె పలు దాతృత్వ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. బెజోస్ - లారెన్ 2018 నుండి డేటింగ్ చేస్తున్నట్లు సమాచారం. అయితే వారి సంబంధం 2019 వరకు బహిరంగంగా వెల్లడి కాలేదు. అదే సంవత్సరం జెఫ్ బెజోస్ తన భార్య మెకంజీ స్కాట్‌తో 25 ఏళ్ల వైవాహిక బంధానికి ముగింపు పలుకుతూ విడాకులు తీసుకున్నారు. వారికి నలుగురు పిల్లలు ఉన్నారు. లారెన్‌తో తన బంధం అధికారికంగా వెల్లడించే వరకు బెజోస్ విడాకుల ప్రక్రియ పూర్తి కాలేదు.మరోవైపు, లారెన్ శాంచెజ్‌కు గతంలో పాట్రిక్ వైట్‌సెల్‌తో వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అంతేకాకుండా ఆమెకు మాజీ ఎన్ఎఫ్ఎల్ ఆటగాడు టోనీ గోంజలెజ్‌తో ఒక కుమారుడు కూడా ఉన్నాడు.

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఈ జంట వివాహం గురించిన వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇటలీలోని అత్యంత రమణీయమైన ప్రదేశాలలో ఒకటైన వెనిస్‌లో లేదా ఆయన విలాసవంతమైన నౌకలో వీరి వివాహం ఎలా జరగనుందో చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ వేడుకకు సంబంధించిన మరిన్ని అధికారిక ప్రకటనలు త్వరలోనే వెలువడతాయని భావిస్తున్నారు.

## మనుషులంత తెలివైనవి.. డాల్ఫిన్ల క్యూరియాసిటీ 'క్రూ డ్రాగన్'



**హైదరాబాద్:**ఫ్లోరిడా తీరానికి సమీపంలోని నీలిరంగు సాగర జలాల్లో ఒక అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్‌తో సహా నలుగురు వ్యోమగాములను సురక్షితంగా భూమికి చేర్చిన క్రూ డ్రాగన్ వ్యోమనౌక మెల్లగా సముద్రంలో దిగింది. ఆ వ్యోమనౌకను ఒడ్డుకు తీసుకురావడానికి వేగంగా దూసుకొస్తున్న స్పీడ్‌బోట్ల సందడి మొదలైంది. ఇంతలో ఊహించని అతిథులు అక్కడికి చేరుకున్నారు. అవే ఒక డాల్ఫిన్ల గుంపు..ఆ నీటి గుర్రాలు ఉత్సాహంగా క్రూ డ్రాగన్ చుట్టూ తిరుగుతూ గెంతుతూ సందడి చేశాయి. వాటి మెరిసే చర్మాలు సూర్యకాంతిలో తళతళలాడుతుండగా, అవి వ్యోమనౌకను పరిశీలిస్తున్నట్లుగా కనిపించాయి. స్పీడ్‌బోట్లు దగ్గరవుతుంటే వాటి ముందు దూసుకుపోతూ తమదైన శైలిలో స్వాగతం పలికాయి. ఆ దృశ్యం అక్కడున్న వారందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.

డాల్ఫిన్లు ఎప్పుడూ అంతే! అవి సంఘజీవులు, చాలా తెలివైనవి. కొత్తగా ఏదైనా కనిపిస్తే వాటికి చూడాలనే కుతూహలం ఎక్కువ. అందుకే సముద్రంలో నౌకలు వెళుతుంటే వాటిని అనుసరిస్తూ, వాటితో ఆడుకుంటూ ఉంటాయి. ఈసారి అంతరిక్షం నుంచి వచ్చిన ఒక వింత నౌకను చూడటానికి అవి ఎంతగానో ఆసక్తి చూపించాయి.స్పీడ్‌బోట్లు వేగంగా కదులుతుండటంతో వాటి ముందుభాగంలో నీటి అలలు ఏర్పడ్డాయి. వాటిని 'బౌ వేవ్' అంటారు. డాల్ఫిన్లకు ఆ అలల మీద ప్రయాణించడం అంటే చాలా సరదా. అది వారికి ఒక రకమైన సర్ఫింగ్ లాంటిది. పెద్దగా కష్టపడకుండానే ఎక్కువ దూరం ప్రయాణించవచ్చు. అందుకే ఆ డాల్ఫిన్ల గుంపు ఆడుతూ పాడుతూ ఆ అలల వెంట సాగిపోయింది. వాటిలో కొన్ని డాల్ఫిన్లు అయితే ఆ ఒత్తిడి తరంగంలో తమకు అనువైన స్థానం కోసం ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నట్లుగా కనిపించాయి. ముఖ్యంగా బాటిల్‌నోస్ డాల్ఫిన్లు ఇలా బౌ వేవ్‌లో ప్రయాణించడానికి చాలా ఇష్టపడతాయి.

క్రూ డ్రాగన్ ల్యాండింగ్ సమయంలో నీటిలో ఏర్పడిన అలజడి, ఆ తర్వాత స్పీడ్‌బోట్ల హడావుడి ఆ డాల్ఫిన్ల దృష్టిని ఆకర్షించి ఉండవచ్చు. వాటి వెంట సునాయాసంగా ప్రయాణించాలనే ఉద్దేశంతోనే అవి అక్కడికి వచ్చి సందడి చేసి ఉంటాయి.

ఈ డాల్ఫిన్ల ప్రవర్తన కొత్తేమీ కాదు. అనాదిగా సముద్రాల్లో వేగంగా ప్రయాణించే నౌకలను డాల్ఫిన్లు అనుసరించడం మానవులు గమనిస్తూనే ఉన్నారు. ప్రాచీన గ్రీకు నావికులు అయితే డాల్ఫిన్లను పవిత్రమైన జీవులుగా భావించేవారు. సముద్ర దేవుడైన పొసైడాన్‌కు అవి దూతలుగా వచ్చేవని, తమకు అదృష్టాన్ని కలిగిస్తాయని నమ్మేవారు. కష్టమైన సముద్ర ప్రయాణాల్లో అవి తమను కాపాడతాయని వారి విశ్వాసం.

కొందరు శాస్త్రవేత్తలు మరో కారణం కూడా చెబుతున్నారు. బోట్లు సృష్టించే అలజడి వల్ల చేపలు, ఇతర చిన్న సముద్రజీవులు భయపడి అటూఇటూ పరుగులు తీస్తాయి. అప్పుడు డాల్ఫిన్లకు వాటిని వేటాడటం సులువు అవుతుంది. అందుకే డాల్ఫిన్లు నౌకలను వెంబడిస్తుంటాయని వారు అంటారు.కానీ ఆ రోజు ఫ్లోరిడా తీరంలో కనిపించిన డాల్ఫిన్ల ఉత్సాహం చూస్తుంటే, అవి కేవలం సరదాగా విహరించడానికి, తమ కుతూహలాన్ని తీర్చుకోవడానికే వచ్చాయని అనిపించింది. ఆ అంతరిక్ష నౌకను, దానిని తీసుకెళ్లడానికి వచ్చిన స్పీడ్‌బోట్లను చూసి అవి ఎంతగానో ఆనందించాయి.డాల్ఫిన్లు నిజంగా ప్రత్యేకమైన జీవులు. క్షీరదాలైనప్పటికీ అవి నీటిలో జీవిస్తాయి. తమ పిల్లలకు పాలిచ్చి పెంచుతాయి. గుంపులుగా కలిసి ఉంటాయి. ఒక్కో గుంపులో కొన్ని డజన్ల డాల్ఫిన్లు ఉంటాయి. కొన్నిసార్లు వేల సంఖ్యలో కలిసిపోయి 'సూపర్‌పాడ్'గా ఏర్పడతాయి. అప్పుడు అవి కలిసి వేటాడుతాయి. చేపల్లా కాకుండా డాల్ఫిన్లు నీటి అడుగున ఊపిరి పీల్చుకోలేవు. ఆక్సిజన్ కోసం అవి తరచూ నీటి ఉపరితలానికి రావాల్సి ఉంటుంది.నిద్రపోయే సమయంలో కూడా డాల్ఫిన్లు చాలా తెలివిగా ప్రవర్తిస్తాయి. వాటి మెదడులోని ఒక భాగం విశ్రాంతి తీసుకుంటుంటే, మరో భాగం చుట్టూ ఏం జరుగుతుందో కనిపెడుతూ ఉంటుంది. ప్రమాదం వస్తే వెంటనే మేల్కొంటాయి. అంతేకాదు, డాల్ఫిన్లు ఒకదానికొకటి ప్రత్యేకమైన పేర్లతో పిలుచుకుంటాయి. ఆ పేర్లు ఈలల్లాంటి శబ్దాల రూపంలో ఉంటాయి.ఆ రోజు క్రూ డ్రాగన్ చుట్టూ సందడి చేసిన డాల్ఫిన్ల గుంపు కూడా తమదైన శైలిలో ఆనందం వ్యక్తం చేసింది. సునీతా విలియమ్స్‌తో సహా ఆ నలుగురు వ్యోమగాములు సురక్షితంగా భూమికి చేరుకోవడం ఒక గొప్ప విషయం. ఆ క్షణాన్ని మరింత ప్రత్యేకంగా మార్చాయి ఆ డాల్ఫిన్ల సందడి. ఆ దృశ్యం ఎప్పటికీ అందరి మదిలో ఒక మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోతుంది. సముద్రపు లోతులనుంచి వచ్చిన ఆ ప్రత్యేక అతిథులు తమ ఉనికితో ఆ ల్యాండింగ్‌కు ఒక అద్భుతమైన ముగింపునిచ్చారు.


## సెగ్మెంట్ ముచ్చట: ఆ ఎమ్మెల్యేలు హాట్ బ్రో

**నరసరావుపేట:**ఏపీలో ఎమ్మెల్యేల తీరు ఒక్కొక్క చోట ఒక్కొక్క విధంగా ఉండడం గమనార్హం. అన్ని వేళ్లూ ఒకేలా ఉండన ట్టుగా.. టీడీపీ, జనసేన ఎమ్మెల్యేలు కూడా అలానే ఉన్నారు. కొన్నినియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారు. దీంతో వివాదాలకు వారు కేరాఫ్‌గా మారుతున్నారు. తిరువూరు ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు ఈ జాబితాలో ముందున్నారు. ఈ వరుసలోనే నరసరావుపేట ఎమ్మెల్యే చదల వాడ అరవిందబాబు కూడా చేరిపోయారు.ఇక, మరికొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు పైకి శాంత స్వభావులుగా ఉన్నా.. చాపకింద నీరులా సొమ్ము లు పోగేసుకుంటున్నారు. వీరిని ప్రశ్నించే నాయకులు కూడా లేకపోవడం గమనార్హం. ఎవరైనా ప్రశ్నిస్తే.. వారికి కూడా అంతో ఇంతో ముట్టజెప్పి.. దారిలోకి తెచ్చుకుంటున్నారు. ఈ జాబితాలో విజయవాడ కు చెందిన ఓ ఎమ్మెల్యే పేరు జోరుగా వినిపిస్తోంది. ఇక, అనంతపురం నేతల విషయానికి వస్తే.. ఆధిపత్య రాజకీయాలకు పెద్దపీట వేస్తున్నారు.నియోజకవర్గాల్లో తమ మాటే చెల్లుబాటు కావాలని చాలా మంది నేతలు తపిస్తున్నారు. దీంతో వారి కారణంగా నిరంతరం.. నియోజకవర్గాల్లో అధికార-విపక్ష నాయకుల మధ్య, అధికార-అధికార నాయకుల మధ్య కూడా రగడ తెరమీదికి వస్తోంది. ఇదిలావుంటే.. ఒకరిద్దరు ఎమ్మెల్యేల తీరు మరింత భిన్నంగా ఉంది. వారు తినరు.. ఎవరినీ తిననివ్వరు.. అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇది మంచి పరిణామమే అయినప్పటికీ.. ఎక్కడో తేడా కొట్టి.. ఎమ్మెల్యేలు రోడ్డున పడుతున్నారు.కడప ఎమ్మెల్యే మాధవీ రెడ్డి ఈ జాబితాలోకే వస్తున్నారు. కానీ, ఆమెకు అధికారులు ఎవరూ సహకరించడం లేదని తెలుస్తోంది. అవినీతి ఎవరు చేసినా ఊరుకునేది లేదని మాధవీ రెడ్డి చెబుతున్నారు. దీంతో అధి కార పార్టీకే చెందిన కొందరు నేతల



ప్రాజెక్టులు అనుమతులకు నోచుకోక ఇబ్బందులు పడుతున్నారు. ఇక, గతంలో ఫైర్‌బ్రాండ్ ముద్ర వేసుకున్న చింతమనేని ప్రభాకర్ వంటివారు.. ఇప్పుడు ప్రజలకు చేరువ అవుతున్నారు. ఇలా.. ఎమ్మెల్యేల తీరు.. వ్యవహార శైలి కూడా ఒక్కొక్క చోట ఒక్కొక్క విధంగా ఉండడం గమనార్హం.

## ఖతార్ లో టెక్ మహీంద్రా ఉద్యోగి అరెస్టు..



**గుజరాత్ :**గుజరాత్ కు చెందిన ఒక ఐటీ ఉద్యోగి ఖతార్ లో పని చేస్తున్నాడు. ఆయన్నుఅక్కడి పోలీసులు డేటా చౌర్యం కేసులో అరెస్టు చేశారు. ఇదంతా జరిగి మూడు నెలలు కావటం.. ఇటీవల అతడి తల్లిదండ్రుల పుణ్యమా అని విషయం బయటకు రావటం.. ఆ అంశంపై వారు పోరాడుతున్న వేళలో.. సంస్థ స్పందించిన వైనం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అరెస్టు జరిగి మూడు నెలలు తర్వాత టెక్ మహీంద్రా సంస్థ ఈ విషయాన్ని బయటకు వెల్లడించటం గమనార్హం. కష్టసమ యంలో తమ ఉద్యోగికి.. వారి కుటుంబానికి తాము మద్దతుగా ఉంటామని టెక్ మహీంద్రా హామీ ఇచ్చింది. ఈ అంశంపై తాజాగా ఖతార్ లోని భారత రాయబారి కార్యాలయం స్పందించింది. ఇంతకూ అసలేం జరిగిందన్న అంశానికి సంబంధించి బాధితుడు తల్లి చెప్పిన వివరాల్ని చూస్తే.. ఆమె కొడుకు అమిత్ గుప్తా ఖతార్ లోని టెక్ మహీంద్రా కంపెనీలో మేనేజర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. డేటా చౌర్యం ఆరోపణలతో తన కొడుకును ఖతార్ పోలీసులు జనవరి 1న అదుపులోకి తీసుకున్నారు. 48 గంటల పాటు నీళ్లు.. ఆహారం ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. మూడు నెలలుగా దోహాలో బంధించి ఉంచారన్న ఆమె.. 'నా కొడుకు నిర్దోషి. ఎవరో కావాలనే తప్పుడు కేసులో అతడ్ని ఇరికించారు. సంస్థలో ఎవరో తప్పు చేస్తే ఖతార్ - కువైట్ రీజియన్ కు హెడ్ స్థానంలో ఉన్న నా కొడుకును ఎలా అరెస్టు చేస్తారు? ఈ విషయాన్ని ఎవరూ కూడా మాకు చెప్పే ప్రయత్నం చేయలేదు. గడిచిన కొద్ది రోజులుగా మాకు మా అబ్బాయి ఫోన్ చేయటం లేదు. దీంతో అనుమానం వచ్చిన అతడి స్నేహితుడికి ఫోన్ చేస్తే అసలు విషయం తెలిసింది' అని జరిగిన వివరాల్ని వెల్లడించారు.తమ కొడుకును అరెస్టు చేశారన్న విషయం తెలిసినంతనే తాము దోహాకు వెళ్లి ఎంబసీ అధికారుల్ని కలిశామని.. అయినా లాభం లేకపోయిందన్నారు. తమ కొడుకును విడిపించేందుకు సాయం కోసం వడోదర ఎంపీ హేమాంగ్ జోషిని సాయం కోరగా.. ఆయన ఈ విషయాన్ని ఉన్నతాధికారుల ద్రుష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారన్నారు. ఈ అంశంపై భారత విదేశాంగ అధికారులు మాట్లాడుతూ.. గుప్తా అరెస్టుపై ఖతార్ విదేశాంగ శాఖతో చర్చలు జరుపుతున్నామని.. అతడ్ని విడుదల చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అంశంపై టెక్ మహీంద్రా స్పందిస్తూ.. తమ ఉద్యోగితో తమకు మంచి సంబంధాలు ఉన్నాయని.. ఉంటామన్న హామీ ఇచ్చింది.

# పంజాబ్ మతబోధకుడి గురించి తెలిస్తే నోట మాట రాదంతే

**పంజాబ్ :**ఒక వైరల్ చూసిన తర్వాత.. గుడ్డిగా నమ్మినోళ్ల విషయంలో ఒక మతబోధకుడి తీరుకు ఒళ్లు మండటంతో పాటు.. ఇలాంటివారిపై కఠినంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్న భావన వ్యక్తమవుతోంది. పంజాబ్ లోని జలంధర్ కు చెందిన ఒక మతబోధకుడి చేష్టలు షాకింగ్ గా మారాయి. అతడిపై లైంగిక ఆరోపణలతో పాటు.. మోసం చేశారన్న ఫిర్యాదును పోలీసులు అందుకున్నారు. తన ఆఫీసుకు వచ్చిన వారిపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేయటం.. వారిపై వస్తువుల్ని విసిరేయటంతో పాటు.. చేయి చేసుకునే వైనం చూస్తే.. వీడు అసలు మత బోధకుడేనా? అన్న సందేహం కలుగకమానదు. ఇంతకూ ఇతగాడి పేరేమిటో చెప్పలేదు కదా? అతడి పేరు బాజిందర్ సింగ్.ఒక జాట్ కుటుంబంలో పుట్టిన ఈ పంజాబ్ వ్యక్తి.. పదేళ్ల క్రితమే మగబోధకుడిగా మారాడు. జలంధర్.. మొహాలిలలో ప్రార్థనా మందిరాల్ని ఏర్పాటు చేసిన ఇతగాడికి స్వల్ప వ్యవధిలో సోషల్ మీడియాలో లక్షలాది పాలోవర్లు ఉన్నారు. అయితే.. ఇతడి పాపులార్టీకి తగ్గట్లే బోలెడన్ని నేరారోపణలు ఇతడిపై తరచూ వస్తుంటాయి. తనను ఈ మతబోధకుడు వేధింపులకు గురి చేసినట్లుగా కపుర్తలాకు చెందిన 22 ఏళ్ల మహిళ పోలీసులకు కంప్లైంట్ చేశారు.2017 నుంచి 2022 వరకు అతడి ప్రార్థనా మందిరాలకు తాను వెళ్లేదానినని.. తన తల్లిదండ్రులతో వెళ్లిన సమయంలో తన మొబైల్ నెంబరును తీసుకున్నాడని చెప్పారు. అప్పటి నుంచి తనకు ఫోన్లు చేసి ఇబ్బంది పెట్టేవాడని.. ఆదివారాల్లో తన క్యాబిన్ కు పిలిపించుకొని ఒంటరిగా కూర్చోబెట్టేవాడని.. ఆ టైంలో చాలా అసభ్యకరంగా ప్రవర్తించేవాడని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.లైంగిక వేధింపులతో పాటు.. డబ్బులు తీసుకొని తిరిగి ఇవ్వలేదన్న ఆరోపణలు ఉన్నాయి. తన కుమార్తె ఆరోగ్యాన్ని బాగు చేస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసినట్లుగా మరో కేసు కూడా ఇతడిపై



ఉంది. తాజాగా తన ఆఫీసులో తీవ్ర ఆగ్రహాన్ని ప్రదర్శించటం.. టేబుల్ మీద ఉన్న బ్యాగుల్ని సందర్శకుల పైకి విసిరేయటం.. చెంప మీద కొట్టటంతో పాటు.. మహిళా భక్తురాలిపై కూడా చేయి చేసుకోవటం.. వాటికి సంబంధించిన వీడియో వైరల్ కావటంతో.. ఈ మతబోధకుడి వ్యవహారం మరోసారి చర్చకు వచ్చిందని చెప్పాలి.

# జనసేన ఎమ్మెల్యేల బాధ అదేనా



**విజయవాడ :**జనసేనకు చెందిన ఎమ్మెల్యేలు రహస్యంగా భేటీ అయ్యారు అన్న వార్తలు ఏపీ రాజకీయాల్లో కలవరం రేపుతున్నాయి. ఇంతకీ వారు ఈ విధంగా ఎందుకు సీక్రెట్ మీటింగ్ పెట్టుకున్నారు. ఈ మీటింగ్ అజెండా ఏమిటి వారి సమస్యలు ఏమిటి అసలు వారికి కావాల్సింది ఏమిటి అన్న చర్చ అయితే సాగుతోంది.ఇదిలా ఉంటే ఏపీ శాసనసభ సమావేశాలు ముగిసీ ముగియడంతోనే జనసేన ఎమ్మెల్యేలు అంతా కలసి విజయవాడలో ఈ మీటింగ్ పెట్టుకున్నారని అంటున్నారు. ఈ సమావేశంలో జనసేన నంబర్ టూ నాయకుడు మంత్రి అయిన నాదెండ్ల మనోహర్ కూడా హాజరయ్యారని తెలుస్తోంది.ఆయనకే ఈ విషయాలు అన్నీ జనసేన ఎమ్మెల్యేలు చెప్పుకున్నారని అంటున్నారు. తన నియోజకవర్గాలలో తగిన గౌరవం లేదని తమ మాట ఏ మాత్రం చెల్లుబాటు కావడం లేదని ఎమ్మెల్యేలుగా తాము ఉత్సవ విగ్రహాలుగా మిగిలి పోతున్నామని జనసేన ఎమ్మెల్యేలు వాపోయినట్లుగా చెబుతున్నారు.తాము ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాలలో టీడీపీ ఇంచార్జిలు ఉన్నారని వారిదే హవాగా సాగుతోందని అధికారుల వద్ద వారి మాటే చెల్లుతోందని కూడా చెప్పుకుని ఆవేదన వ్యక్తం చేశారని అంటున్నారు. జనసేన బలంగా ఉన్న చోట టీడీపీ ఎమ్మెల్యేలుగా నెగ్గిన వారు అక్కడ తమదే అంతా అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని, కానీ జనసేన ఎమ్మెల్యేలు ఉన్న చోట మాత్రం టీడీపీ ఇంచార్జిలదే పెత్తనం అంటే ఇదెక్కడి న్యాయం అని అంటున్నారు.నిజంగా ఈ విధంగా జరుగుతోందా అంటే జనసేనలో ఉన్న సీనియర్ నేతలు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలుగా నెగ్గి కూడా ఏమీ చేయలేని స్థితిలో ఉన్నారు. ఉత్తరాంధ్రాలో చూస్తే అలాగే ఉంది. ఒక మాజీ మంత్రి జనసేన టికెట్ మీద ఎమ్మెల్యే అయ్యారు. కానీ అక్కడ అంతా టీడీపీ ఇంచార్జిదే పెత్తనంగా సాగుతోంది అని అంటున్నారు.ఇంకో వైపు చూస్తే మాజీ మంత్రిగా పనిచేసిన ఒక టీడీపీ నేత నియోజకవర్గం మారారు కానీ తన సొంత సీటులో జనసేన ఎమ్మెల్యే గెలిచినా తనదే చెల్లుబాటు కావాలని చూస్తున్నారు అని అంటున్నారు. ఇక గోదావరి జిల్లాలలోనూ ఇదే రకమైన వాతావరణం ఉందిట.దాంతో వారంతా ఈ విషయం మీద అధినాయకత్వం జోక్యం చేసుకుని సరి దిద్దకపోతే తాము ఇబ్బందులో పడతామని అంటున్నారుట. ఇదిలా ఉంటే ఈ సీక్రెట్ మీటింగ్ జరిగింది అన్న ప్రచారం ఉంది కానీ దాని మీద బయటపడి మాట్లాడేందుకు మాత్రం ఎమ్మెల్యేలు నిరాకరిస్తున్నారు. ఇక జనసేన అధినాయకత్వానికి ఈ విషయాలు అన్నీ తెలియచేసి ఒక మంచి పరిష్కారం కోసం వారు కోరుకుంటున్నారుట.

# నాకేం తెలియదు.. చావే శరణ్యం అంటున్న డిబార్ అయిన టెన్త్ స్టూడెంట్

**నల్గొండ జిల్లా :**నల్గొండ జిల్లా నకిరేకల్ లో పదవ తరగతి పరీక్ష పత్రం లీక్ అయిన వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారింది. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరీక్షాకేంద్రంలో ప్రశ్నాపత్రం లీక్ అయ్యింది. గోడ దూకి పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించిన కొంతమంది వ్యక్తులు ప్రశ్నాపత్రాన్ని ఫోటో తీసుకుని వెళ్లారు. ఆపై జవాబులను జిరాక్స్ తీయించి పరీక్ష రాస్తున్న కొందరు విద్యార్థులకు అందించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే పోలీసులు వారిని పట్టుకున్నారు.ఈ వ్యవహారంలో విద్యార్థినిని డిబార్ చేయగా.. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ ఆఫీసరును విధుల నుంచి తప్పించారు. అయితే పేపర్ లీక్ ఘటనలో తనకు ఏ పాపం తెలియదని విద్యార్థిని బల్లెం ఝాన్సీలక్ష్మీ వాపోతుంది. ఎగ్జామ్ సెంటర్ లో కిటికీ పక్కన కూర్చుని పరీక్ష రాస్తుండగా.. ఇద్దరు యువకులు తనను బెదిరించి ఫోటో తీసుకున్నారని చెబుతోంది. ప్రశ్నాపత్రం




చూపించకపోతే రాయితో కొడతామని బెదిరించారని వెల్లడించింది. అందుకే ఆ సమయంలో భయం వేసి, ఏం చేయాలో అర్థం కాక క్వశ్చన్ పేపర్ చూపించానని చెప్పింది. పేపర్ ను ఫోటో తీసుకుని యువకులు అక్కడి నుంచి వెళ్లిపోయారని వివరించింది. పక్కన ఉన్నవారు కూడా ఏం కాదులే చూపించు అన్నారని.. ఇందులో తన ప్రమేయం ఏమిలేదని కన్నీటి పర్యంతం అవుతోంది. దయచేసి తనను పరీక్ష రాసేందుకు అనుమతించాలని.. ఎవరో చేసిన దానికి తనను బలి చేయొద్దంటూ వేడుకుంటుంది. దయచేసి మళ్లీ పరీక్షలు రాసే అవకాశం కల్పించాలని కోరుతుంది. పరీక్షల్లో చూసి రాయాల్సిన అవసరం 5 తనకు లేదని విద్యార్థిని ఝాన్సీ లక్ష్మి స్పష్టం చేసింది.ఎగ్జామ్ రాయనియ్యకపోతే తనకు చావే శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తోంది.

తమ కూతు రుని పరీక్ష రాయనివ్వాలని విద్యార్థిని తల్లిదండ్రులు సైతం కోరు తున్నారు. కూలీ పనులు చేసుకుంటూ బిడ్డను చదివి స్తున్నావ ని.. తన భవిష్యత్తును అంధకారం చేయొద్దని వేడుక ంటు న్నారు. ఇక ఈ ఘటనలో పోలీసులు 11 మందిపై కేసు నమో దు చేయగా.. ఇప్పటికే ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు సమాచారం.

# హైదరాబాద్ ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం

**హైదరాబాద్ :**హైదరాబాద్ పరిధిలో మరో దారుణం చేసుకుంది. ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచార యత్నం కలకలంగా మారింది. సికింద్రాబాద్-మేడ్చల్ వెళ్లే ఎంఎంటీఎస్ రైలులో ఈ ఘటన చోటు చేసుకుంది. తప్పించుకునే క్రమంలో రైలు నుంచి బయటకు దూకిన యువతికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి వెంటనే 108కు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది క్షతగాత్రురాలిని గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. సికింద్రాబాద్ నుంచి మేడ్చల్ వెళ్లే ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన వెలుగులోకి వచ్చింది. రైలు బోగీలో ఒంటరిగా ఉన్న యువతిపై ఓ యువకుడు అత్యాచారానికి యత్నించడంతో తప్పిం చుకునే క్రమంలో రైలు నుంచి బయటకు దూకిన యువతికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మేడ్చల్?లోని ఓ వసతి గృహంలో ఉంటూ



ప్రైవేట్?గా పని చేస్తున్న ఓ యువతి (23) ఈ నెల 22వ తేదీ సాయంత్రం మేడ్చల్ రైల్వేస్టేషన్?కు వెళ్లి అక్కడి నుంచి ఎంఎంటీఎస్ ట్రైన్?లో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్?కు చేరుకుంది.ఆ యువతి తన సెల్?ఫోన్ రిపేరింగ్ చేయించుకుని తిరిగి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్?కు వచ్చింది. ఎంఎంటీఎస్?లో మేడ్చల్ కు మహిళల కోచ్?లో బయలుదేరింది. అప్పటికే ఆ బోగీలో ప్రయాణిస్తు న్న ఇద్దరు మహిళలు మార్గమధ్యంలోని అల్వాల్ రైల్వే స్టేషన్?లో దిగిపోయారు. అనంతరం ఆ కోచ్?లో ఆమె ఒక్కరే మిగిలిపోయారు. ఇది గమనించిన ఓ యువకుడు (25) ఆమె వద్దకు వచ్చి అత్యాచా రయత్నానికి పాల్పడ్డాడు. అతడి నుంచి తప్పించుకునే ప్రయత్నంలో యువతి నడుస్తున్న రైలు నుంచి బయటకు దూకేసింది.కొంపల్లి సమీప ప్రాంతంలోని రైలు బ్రిడ్జి వద్ద రైలు నుంచి కింద పడి, గాయపడి ఉన్న ఆమెను గుర్తించిన స్థానికులు 108కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వటం తో ప్రథమ చికిత్స అందించి ఆమెను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి వద్ద నుంచి స్టేట్?మెంట్?రికార్డు చేసిన పోలీసులు, ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# హైడ్రా పేరుతో దందా చేస్తే జైలుకే
## హైడ్రా చీఫ్ రంగనాథ్ వార్నింగ్

**హైదరాబాద్:** హైడ్రా పేరుతో ఇక సెటిల్‌మెంట్లు చేస్తే ఊరుకునేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. వంశీరామ్ బిల్డర్స్‌పై ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన ఫిర్యాదు అందిందని తెలిపారు. ఈ విషయంపై చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. నేడు ఆయన తన కార్యాలయంలో మీడియాతో



మాట్లాడుతూ, ఒక్క వంశీరామ్ బిల్డర్స్ మాత్రమే గాకుండా, రాజ్‌పుష్ప వంటి బిల్డర్స్‌కు కూడా బఫర్ జోన్లలో డంపింగ్ చేశారని రంగనాథ్ తెలిపారు. వారందరికి ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. హై డ్రా పేరుతో సెటిల్ మెంట్లు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే చాలా కేసులు నమోదయ్యాయని అలాంటి అధికారులు ఉంటే ఉద్యోగం నుంచి తొలగిస్తామని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.

# బోధన సిబ్బందికి బకాయిలు విడుదల చేయండి కేంద్ర ఆర్థిక మంత్రికి ఈటల వినతి



**న్యూఢిల్లీ :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధన సిబ్బందికి కేంద్రం నుంచి రావలసిన ఏడవ వేతన సవరణ సంఘం అరియర్స్ ను విడుదల చేయించవలసిందిగా కోరుతూ బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ నాయకత్వంలో పార్లమెంట్ సభ్యుల ప్రతినిధి బృందం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.వ్యవసాయ వర్సిటీ బోధన సిబ్బంది ఏడవ వేతన సవరణ సంఘం అరియర్స్ విషయంలో సహకరించమని కోరుతూ, వారికి కేంద్రం నుంచి రావలసిన 17.5 కోట్ల రూపాయలను సెంట్రల్ గ్రాంట్ గా రిలీజ్ చేయాలని విన్నవించారు.

ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం వినతి పత్రాన్ని కూడా జతచేస్తూ నిర్మలా సీతారామన్ కు అందజేశారు. ఆర్థిక మంత్రిని కలసిన బృందంలో ఈటెల తో పాటు ఇతర పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, నగేష్ లు ఉన్నారు.యూనివర్సిటీ బోధన సిబ్బంది కి, సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఈ పీ ఆర్ సి ఆరియర్స్ సెంట్రల్ గ్రాంట్ విషయంలో చొరవ తీసుకున్నందుకు ఈటల రాజేందర్ బృందానికి వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం కృతజ్ఞతలు తెలియజేసింది.

# శ్రవణ్ కుమార్ కు ముందస్తు బెయిల్



**న్యూఢిల్లీ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడ శ్రవణ్ కుమార్ కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది.. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టు ఆయన వేసిన పిటిషన్ పై నేడు తుది విచారణ జరిగింది.. ఇరు వర్గాల వాదనలు విన్న అనంతరం కొన్ని షరతులతో ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్వర్వులు జారీ చేసింది.. ఈ కేసులో విచారణకు ఎప్పుడు పిలి చినా పోలీసుల ఎదుట హాజరుకావాలని శ్రవణ్ సూచించింది.. ఈ కేసు గురించి ఎక్కడా మాట్లాడవద్దంటూ ఆదేశాలిచ్చింది.. ఈ కేసు విచారణ ప్రారంభమైనప్పటి నుంచి శ్రవణ్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.. అటు తర్వాత ఆయన అమెరికాకు చేరుకున్నారు.. దీంతో ఇప్పటికే ఆయనపై పోలీసులు రెడ్ కార్నర్ నోటీస్ జారీ చేశారు.. ఈ నేపథ్యంలోనే ఆయనకు ముందస్తు బెయిల్ సుప్రీం కోర్టు మంజూరు చేసింది.ప్రభాకర్ రావు బెయిల్ పై విచారణ వాయిదా..ఇక ఈ కేసులో ప్రధాన నిందితుడు ఎస్ఐబీ మాజీ చీఫ్ టి.ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్ విచారణను తెలంగాణ హైకోర్టు రెండు వారాల పాటు వాయిదా వేసింది.. నేడు జరిగిన విచారణలో పేర్కొంది.

# దర్శన వేళలు, వసతి పై పాలక మండలి కీలక నిర్ణయాలు

**హైదరాబాద్:** టీటీడీ పాలక మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. 2025-26వ సంవత్సరం వార్షిక బడ్జెట్‌ను రూ.5258.68 కోట్లతో పాలకమండలి ఆమోదించింది. ముంతాజ్ హోటల్ నిర్మాణానికి కేటాయించిన భూములను రద్దు చేసారు. మన దేశంలోనే కాక ఇతర దేశాల్లో కూడా శ్రీవారి ఆలయాలను నిర్మించాలని నిర్ణయించారు. బ్రేక్ దర్శనాల మార్పు తో పాటుగా భక్తుల వసతి కోసం వసతి సముదాయాల పునరుద్దరణకు నిర్ణయం తీసుకున్నారు. టీటీడీలో అన్యమత ఉద్యోగస్తులను పూర్తిగా తెలిగించాలని నిర్ణయించారు.ముంతాజ్ భూముల రద్దుటీటీడీ పాలకవర్గ నిర్ణయాలను ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. ముంతాజ్ హోటల్ నిర్మాణానికి వేరేచోట భూమి కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు. అలిపిరి వద్ద ఉన్న 35.24 ఎకరాలతో పాటు 15ఎకరాల టూరిజం భూమిని టీటీడీ స్వాధీనం చేసుకొని.. ప్రత్యామ్నాయంగా 50ఎకరాల భూమిని మరో ప్రదేశంలో ప్రభుత్వానికి కేటాయిస్తామని ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. మన దేశంలోనే కాక ఇతర దేశాల్లో కూడా శ్రీవారి ఆలయాలను నిర్మిస్తామని వెల్లడించారు. శ్రీవాణి ట్రస్టుతో పాటు నూతనంగా ఏర్పాటు చేయబోయే మరో ట్రస్టు ద్వారా వచ్చే విరాళాలతో ఈ ఆలయాలను నిర్మిస్తామని చెప్పారు.ప్రత్యేక కమిటీశ్రీవారి ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేకంగా కమిటీని నియమిస్తున్నామని చెప్పారు. శ్రీవారి ఆస్తులకు సంబంధించి న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను



త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. టీటీడీలో అన్యమత ఉద్యోగస్తులను తొలగిస్తామని ప్రక చారు. దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. ఏపీ లో పలు చోట్ల నిలిచిపొయిన దేవాలయాలను పునర్ నిర్మించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. పోటు కార్మికులకు జీఎస్టీ భారం లేకుండా జీతం రూ.43 వేలు చెల్లించేలా నిర్ణ తీసుకున్నారు. న్స సిటీకి టీటీడీ కేటాయించిన 20 ఏకరాల స్థలాలను రద్దు చేశామన్నారు. టీటీడీ ఉద్యోగులకు మూడు నెలలకు ఒక్కసారి సుపథం ద్వారా దర్శనం కల్పిస్తామని ప్రకటించారు.బ్రేక్ దర్శనాల టైమింగ్స్తిరుమలలో లైసెన్స్ లేని హ్యాకర్ల నిర్మూలనకు రెవెన్యూ, విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో టాస్క్ ర్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. టీటీడీ ఉద్యోగుల నేమ్ బ్యాడ్జ్‌లు ఏర్పాటుపై అధ్యయనం చేశామని తెలిపారు. వీఐపీ బ్రేక్ దర్శనాలు గతంలో మాదిరిగానే ఉదయం 6 గంటలకు ప్రారంభించాలని సూచించామని చెప్పారు. తిరుపతి గంగమ్మ, తలకోన, కర్నూల్ జిల్లాలో బుగ్గ, అనకాపల్లిలోని ఉపమాక, ధర్మవరం, తెలంగాణలోని కొడంగల్, సికింద్రాబాద్, నిర్మిస్తున్నామని ప్రకటించారు.

# పై బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలు..



ఐపీఎల్ 2025 మూడో మ్యాచ్ నిన్న చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ముంబై ఇండియన్స్ చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచులో చెన్నై నాలుగు వికెట్ల తేడాతో ముంబైపై విజయం సాధించింది. కానీ మ్యాచ్ సమయంలో చెన్నై ఆటగాళ్లు బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారనే ఆరోపణలు వస్తున్నాయి. ఎందుకంటే అందుకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.ఆ వీడియోలో ఏముందంటే..వీడియోలో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, లెఫ్ట్ హ్యాండ్ పేసర్ ఖలీల్ అహ్మద్‌ను ఏదో సైగ చేస్తూ కెమెరాకు చిక్కాడు. ఆ క్రమంలో ఖలీల్ అహ్మద్ తన ప్యాంటు జేబులోంచి ఏదో తీస్తున్నట్లు కనిపిస్తుంది. అలాగే, రుతురాజ్ గైక్వాడ్ కూడా అతనికి ఏదో ఇచ్చిన తర్వాత, అతను దానిని తన జేబులో ఉంచుకున్నాడు. ఇది ఇద్దరు ఆటగాళ్ల మధ్య జరిగిన రహస్య సంభాషణగా అనిపిస్తుంది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చెక్కర్లు కోడుతోంది.అసలు ఏం ఇచ్చాడు..ఈ వీడియో ప్రస్తుతం పెద్ద చర్చకు దారితీసింది. ఎందుకంటే ఈ వీడియో చూసిన అనేక మంది ఈ ఆటగాళ్లు బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారని ఆరోపిస్తున్నారు. రుతురాజ్‌కు పేసర్ ఖలీల్ అహ్మద్ ఇసుక లాంటి అట్ట ముక్క ఇచ్చాడని పలువురు ఆరోపిస్తున్నారు. ఆ ఇసుక అట్టను బంతిపై రుద్దడం వల్ల బంతి బౌలర్లకు సహాయపడుతుందని అంటున్నారు. ఇది ఫాస్ట్ బౌలర్ల బంతిని స్వింగ్ చేయడానికి సులభతరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.చెన్నైపై రెండేళ్ల వేటు తప్పదా..ఈ ఆరోపణల నేపథ్యంలో ఐపీఎల్ బోర్డ్ ఈ అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి మరి. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఇప్పటికే గతంలో ఇలాంటి ఫిక్సింగ్ ఆరోపణలపై 2 సంవత్సరాల నిషేధాన్ని ఎదుర్కొంది. ఇప్పుడు అదే చెన్నై జట్టుపై మళ్ళీ బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలు వచ్చాయి. దీనిపై చెన్నై ఫ్రాంచైజీ నుంచి ఇంకా ఎలాంటి సమాచారం రాలేదు. ఇది చూసిన నెటిజన్లు మాత్రం చెన్నైకి మరో రెండేళ్ల వేటు తప్పదని కామెంట్లు చేస్తున్నారు.

# నల్ల ట్యాక్సీ అంటూ ఆర్చర్‌పై వివాదస్పద వ్యాఖ్యలు.. హర్భజన్‌పై తీవ్ర ఆగ్రహం





తనదైన శైలిలో ఎప్పుడూ దూకుడుగా మాట్లాడే హర్భజన్ సింగ్ తాజాగా మరో వివాదంలో చిక్కుకున్నాడు. ప్రస్తుతం ఐపీఎల్ కామెంటేటర్‌గా వ్యవహరిస్తున్న హర్భజన్ సింగ్ తాజాగా ఉప్పల్‌లో జరిగిన సన్ రైజర్స్ హైదరాబాద్, రాజస్తాన్ రాయల్స్ మ్యాచ్ సందర్భంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. రాజస్తాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న ఇంగ్లండ్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ రంగును ఉద్దేశించి మాట్లాడాడు. అవి జాత్యాహంకార వ్యాఖ్యలు అంటూ నెటిజన్లు తప్పుపడుతున్నారు ఆదివారం ఎస్ఆర్‌హెచ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్చర్ భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. 4 ఓవర్లు వేసి ఒక్క వికెట్ కూడా తీయకుండా 76 పరుగులు ఇచ్చాడు. ఎస్ఆర్‌హెచ్ ఇన్నింగ్స్ 18వ ఓవర్ వేసిన ఆర్చర్ బౌలింగ్‌లో హెన్రిచ్ క్లాసెన్ రెండు ఫోర్లు బాదాడు. ఆ సందర్భంగా హర్భజన్ మాట్లాడుతూ.. లండన్‌లో నల్ల ట్యాక్సీల మీటర్ వేగంగా పరిగెడుతుందని, ఇక్కడ ఆర్చర్ సాబ్ మీటర్ కూడా వేగంగా పరిగెడుతోంది అంటూ హర్భజన్ కామెంట్ చేశాడు. ఆర్చర్ రంగును పరోక్షంగా ఉద్దేశిస్తూ.. ఆ నల్ల ట్యాక్సీలతో పోల్చడంపై వివాదం రాజుకుంది.ఈ వ్యాఖ్యలు నెటిజన్ల దృష్టికి వెళ్లడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హర్భజన్ మాట్లాడిన మాటలకు సంబంధించిన వీడియోను షేర్ చేస్తూ అతడిపై విమర్శలు చేస్తున్నారు. భజ్జీని వెంటనే కామెంట్రీ ప్యానల్ నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.




# ధోని ఏ భాషకు ఎక్కువగా ఆకర్షితుడయ్యాడు.. హిందీ, ఇంగ్లీష్, తమిళ్ మాత్రం కాదు



క్రికెట్ ప్రపంచంలో మహేంద్ర సింగ్ ధోని గురించి తెలియని వారు దాదాపు ఉండరని చెప్పవచ్చు. ఎన్నో రికార్డులు నెలకొల్పిన ధోని, ఎప్పటికప్పుడు తన ఆట తీరుతో అభిమానులను ఆకర్షిస్తూనే ఉంటాడు. కొత్త కొత్త ప్రయోగాలు చేస్తూ వార్తల్లో నిలుస్తుంటాడు. ఈ క్రమంలోనే తాజాగా ధోని ఓ మీడియాతో మాట్లాడిన క్రమంలో తనకు ఎంతో ఇష్టమైన కామెంట్రీ, ప్రాంతీయ భాష గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నాడు.ఆసక్తికరంగా ఉంటుందని..ఆ క్రమంలో మాట్లాడిన ధోని హిందీ, ఇంగ్లీష్, తమిళ భాషలపై ఆసక్తి చూపకుండా, విభిన్న ప్రాంతీయ భాష గురించి ప్రస్తావించడం విశేషం. ఆయన చెప్పినట్లు తనకు హర్యాన్వి భాషలో ఉన్న కామెంట్రీ అంటే ఇష్టమని ధోని తెలిపాడు. ఇది చాలా ఉత్సాహభరితంగా ఉంటుందని, చాలా ఆత్మీయంగా అనిపిస్తుందన్నారు. ఇది తన స్కూల్ సమయంలో రేడియో కామెంట్రీని గుర్తుకు తెస్తుందనీ ప్రస్తావించారు. ఆ పద్ధతి ఆసక్తికరంగా ఉంటుందని, ఆటను అనుభవించడానికి కొత్తగా అనిపిస్తుందన్నారు.అనేక విషయాలనుఈ క్రమంలో తాను ప్రాంతీయ భాషలలో ఉన్న కామెంట్రీని పెద్దగా వినలేదని, కానీ ముఖ్యంగా బిహారీ (భోజ్‌పురి) కామెంట్రీ ఉత్సాహంగా ఉంటుందని ధోని అభిప్రాయం వ్యక్తం చేశాడు. ప్రస్తుతం ఎక్కువగా ఇంగ్లీష్ లేదా హిందీ చూస్తున్నానని, కానీ వివిధ టోర్నమెంట్లలో ఉన్న అనుభవం ప్రతి ఒక్కరికి కొత్త అనుభూతులను ఇస్తుందన్నారు. ఆ క్రమంలో వారు మాకు అనేక విషయాలను పరిచయం చేస్తారని, అదే సమయంలో ఇతర విషయాలను కూడా పరిశీలిస్తామన్నారు.ప్రాంతీయ భాషల్లోప్రత్యేకంగా జట్టు వ్యూహం, వాటి మెరుగుదల కోసం విభిన్న ప్రాంతీయ భాషల్లో కామెంట్రీ వినడం ఎంతగానో సహాయపడుతుందన్నారు. ఆ విధంగా, జట్టు విషయంలో మార్పు చేసే అవకాశాలు పెరుగుతాయన్నారు. దీనిని బట్టి చూస్తే ధోని స్థానిక సమాజం, వారి అభిరుచులకు కూడా గౌరవం ఇస్తుందన్నారు.

# వైజాగ్‌లో వాతావరణం ఎలా ఉంది.. మ్యాచ్‌కు వర్షం అడ్డుపడుతుందా




వైజాగ్‌లో ఐపీఎల్ మ్యాచ్‌కు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. 1,700 మంది పోలీసులతో భారీ భద్రతా ఏర్పాటు చేశారు. స్టేడియం సమీప ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారు. ఇప్పటికే అభిమానులు భారీ సంఖ్యలో స్టేడియంకు చేరుకున్నారు. అయితే వైజాగ్‌లో వాతావరణ పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది.విశాఖపట్నం ఓ ఐపీఎల్ మ్యాచ్‌కు ఆతిథ్యమివ్వబోతోంది. సోమవారం రాత్రి 7.30 గంటలకు ఢిల్లీ క్యాపిటల్స్ లక్నో సూపర్ జెయింట్స్ తలపడుతున్నాయి. ఈ మ్యాచ్‌కు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. 1,700 మంది పోలీసులతో భారీ భద్రతా ఏర్పాటు చేశారు. స్టేడియం సమీప ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారు. ఇప్పటికే అభిమానులు భారీ సంఖ్యలో స్టేడియంకు చేరుకున్నారు. అయితే వైజాగ్‌లో వాతావరణ పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది వైజాగ్ చుట్టు పక్కల ప్రాంతాలు, అనకాపల్లి జిల్లాలో మధ్యాహ్నం వర్షం కురిసింది. వైజాగ్‌లో మాత్రం వర్షం కురవకపోయినప్పటికీ ఆకాశం మేఘావృతమై ఉంది. వర్షం కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. వాతావరణ శాఖ కూడా వైజాగ్‌లో వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అయితే సోమవారం సాయంత్రం వరకు వైజాగ్ నగరంలో వర్షం కురవలేదు. మ్యాచ్ జరిగే సమయంలో కూడా వర్షం కురవకపోతే క్రికెట్ అభిమానులకు పండగే.

# ఐపీఎల్ బాగానే ఉంది.. మరింత మసాలా అవసరం లేదు: ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌పై ధోనీ స్పందన



ఐపీఎల్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ అంటూ 2023లో ప్రవేశపెట్టిన కొత్త వెసులుబాటు పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ నియమం ప్రకారం.. ఓ జట్టు ఒక ఆటగాడిని మరొక ఆటగాడితో భర్తీ చేసుకోవచ్చు. ఉదాహరణకు ఓ జట్టు బౌలింగ్ పూర్తి చేసిన తర్వాత, తమ బౌలర్‌ను ఓ బ్యాటర్‌తో భర్తీ చేసుకోవచ్చు.ఐపీఎల్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ అంటూ 2023లో ప్రవేశపెట్టిన కొత్త వెసులుబాటు పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ నియమం ప్రకారం.. ఓ జట్టు ఒక ఆటగాడిని మరొక ఆటగాడితో భర్తీ చేసుకోవచ్చు. ఉదాహరణకు ఓ జట్టు బౌలింగ్ పూర్తి చేసిన తర్వాత, తమ బౌలర్‌ను ఓ బ్యాటర్‌తో భర్తీ చేసుకోవచ్చు. అంటే బౌలింగ్ ఒకరితో, బ్యాటింగ్ మరొకరితో చేయించుకోవచ్చు. ఇది జట్టుకు అదనపు ప్రయోజనాన్ని ఇస్తుంది. అయితే, ఈ ఇంపాక్ట్ ప్లేయర్ అనేది అంతర్జాతీయ ఫార్మాట్‌లో అందుబాటులో లేదు.ఈ ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధనను చాలా మంది మాజీలు తప్పు పడుతున్నారు. ఈ నిబంధన కారణంగా ఆల్ రౌండర్ల అవసరం తగ్గుతుందని అభిప్రాయ పడుతున్నారు. చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ఎంఎస్ ధోనీ కూడా ఈ నిబంధన పట్ల అంత సానుకూలంగా లేడు. 2024లో ధోనీ కూడా ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగినప్పటికీ, 2023లో మాత్రం ఈ నిబంధనను వ్యతిరేకించాడు. ఇంపాక్ట్ ప్లేయర్ గురించి 2023లో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఐపీఎల్ ప్రస్తుతం మంచి స్థానంలో ఉందని, దానికి మరింత మసాలా యాడ్ చేయాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించాడు.ఐపీఎల్ నిజంగా అద్భుతం. నాణ్యమైన క్రికెట్ ఆడుతున్నాం. ప్రతిభావంతులైన క్రికెటర్లు వస్తున్నారు. యువ క్రికెటర్లకు మంచి వేదిక దొరికింది. టీఆర్పీ బాగుంది. అది చాలు.. ఇంపాక్ట్ ప్లేయర్ అనేది ఆల్‌రౌండర్ల అవసరాన్ని తగ్గిస్తుంది లి అని ధోనీ వ్యాఖ్యానించాడు. ఇక, చెన్నై కెప్టెన్సీ విషయంలో కూడా ధోనీ స్పందించాడు. మ్యాచ్‌కు సంబంధించి 99 శాతం నిర్ణయాలన్నీ రుతురాజ్ మాత్రమే తీసు కుంటాడని, తాను కేవలం అతడికి అప్పుడప్పుడు సలహాలు మాత్రమే ఇస్తుంటానని ధోనీ చెప్పాడు.

# ఢిల్లీ, లక్నో హెడ్ టూ హెడ్..విన్ ప్రిడిక్షన్ ఎలా ఉందంటే..



18వ సీజన్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ నాల్గో మ్యాచ్ కాసేపట్లో ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల మధ్య మొదలు కానుంది. ఈ మ్యాచ్ విశాఖపట్నం వైఎస్సార్ స్టేడియంలో రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కానుంది. రాత్రి 7:00 గంటలకు టాస్ జరుగుతుంది. ఈ క్రమంలో ఇరు జట్లు కూడా ఈ మ్యాచులో ఎలాగైనా గెలిచి తీరాలని చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు జట్లు హెడ్ టూ హెడ్ ఆడిన మ్యాచులలో ఏ జట్టు ఎక్కువగా గెలిచింది. ఇప్పుడు ఎవరు గెలిచే ఛాన్స్ ఎక్కువగా ఉందనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

ఈసారి ఎవరు గెలిచే ఛాన్స్..ఐపీఎల్ 2008 నుంచి ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య మొత్తం ఐదు మ్యాచ్‌లు జరిగాయి. వాటిలో లక్నో 3 మ్యాచ్‌ల్లో గెలువగా, ఢిల్లీ క్యాపిటల్స్ 2 సార్లు విజయం సాధించింది. అయితే, గత సీజన్ గురించి మాట్లాడుకుంటే, రెండు జట్లు మొత్తం 2 సార్లు తలపడ్డాయి. ఇందులో లక్నో సూపర్ జెయింట్స్ రెండు సార్లు ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో ఓటమి పాలైంది. ఇక ఈసారి మాత్రం గూగుల్ గెలుపు అంచనా ప్రకారం చూస్తే ఢిల్లీ

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794